
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Reg.No : AMC/NTR/DCO/2024/03
BHAVANI MUTUALLY AIDED COOPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే గుర్తింపబడిన సంస్థ)
మీ పొదుపుకు... మీ రాబడి... బంగారు భవిష్యత్తు కోసం
చిన్న డిపాజిట్ ... పెద్ద రాబడి ...
Plot No. 71, Road No.3, P&T New Colony No.2, VIJAYAWADA - 520 008. Ph : 0866 2489456, M : 898 575 3456.



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 75 | ది. 21-6-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 75 | Date : 21-6-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |


# విలువలను కాపాడాలి... భావితరాలకు అందించాలి

- యోగా సాధనతో మానసిక, శారీరక ఆరోగ్యం
- సాంకేతికతను వినియోగించుకోవాలి... వ్యసనం కాకూడదు
- సంజీవని కార్యక్రమంలో యోగాకు చోటు
- ప్రధాని మోదీ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేద్దాం... వికసిత్ భారత్ సాధిద్దాం
- ఉండవల్లిలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- బాబా రామ్ దేవ్ నిర్వహించిన యోగసాధన కార్యక్రమాన్ని తిలకించిన ముఖ్యమంత్రి
- చంద్రబాబు యోగి.. కర్మ యోగి అంటూ బాబా రామ్‌దేవ్ కితాబు







**అమరావతి, జూన్ 20 (వార్తాప్రభ) :** మన సంస్కృతి, విలువలే భారతదేశాన్ని ప్రపంచానికి విశ్వగురు స్థానంలో నిలిపాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న సంస్కృతి, విలువలను కాపాడుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉండవల్లి గుహల వద్ద బాబా రామ్ దేవ్ నిర్వహించిన యోగా సాధన కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. యోగాంధ్ర లోగో ఉన్న చొక్కాను ధరించి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబా రామ్ దేవ్ నేతృత్వంలో జరిగిన యోగభ్యాసాన్ని ముఖ్యమంత్రి తిలకించారు. ఈ సందర్భంగా వివిధ రకాల యోగాసనాలను సీఎం చంద్రబాబుకు రామ్ దేవ్ వివరించారు. సీఎం చంద్రబాబు ఎదుట చక్రాసనం, వృశ్చికాసనం, మయూరాసనం, హనుమానాసనం, రాజ్ కపోతాసనం, పవర్ యోగా వంటి ఆసనాలను రామ్ దేవ్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."బాబా రామ్ దేవ్‌తో నాకు 30 ఏళ్ల నుంచి పరిచయం ఉంది. రామ్ దేవ్ బాబా యోగాను ప్రజల్లోకి తీసుకెళ్లారు. వేలాది మంది స్వచ్ఛంధంగా వచ్చి రామ్ దేవ్ బాబా దగ్గర యోగాలో శిక్షణ తీసుకుంటారు. యోగాను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిన రామ్ దేవ్ బాబాకు దేశ ప్రజల తరపున కృతజ్ఞతలు. నేను 30 ఏళ్ల నుంచి టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నాను... రామ్ దేవ్ బాబా యోగాను ప్రమోట్ చేస్తున్నారు. టెక్నాలజీ వితవుట్ అడిక్షన్ అనే విధానంలో వెళ్లాలి... దీనికి ఆధ్యాత్మిక, యోగా వంటివి ఉపకరిస్తాయి. యోగాతో శరీరం, మెదడు అనుసంధానం అవుతాయి. అమరావతి, విజయవాడల్లోని వివిధ ప్రాంతాల్లో యోగాభ్యాసం చేస్తూ.. మీడియా ద్వారా ప్రచారం చేయడానికి సంకల్పించిన రామ్ దేవ్ బాబాకు ధన్యవాదాలు. ఏపీని దేశానికి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని బాబాను కోరుతున్నాను. యోగా సాధన కోసం ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలి. ప్రస్తుత తరానికి యోగా సాధనను అలవాటు చేస్తే... అద్భుతమైన భవిష్యత్తును అందించినట్టే. యోగాకు ప్రాచుర్యం లభించేలా చేయడంతోపాటు... రాష్ట్రంలోని వివిధ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాల్లో యోగాంధ్ర నిర్వహిస్తున్నాం. దాంట్లో భాగంగా ఉండవల్లి గుహల వద్ద యోగా సాధన చేయడం విశేషం. 6-7 శతాబ్దాలకు చెందిన ఉండవల్లి గుహలకు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉంది. పద్మనాభ స్వామి ఈ ఉండవల్లి గుహల్లో కొలువై ఉన్నాడు."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**రసాయన రహిత పంటలు... యోగా సాధనతో ఆరోగ్యం..** "ప్రధాని మోదీ యోగాకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చారు... 190 దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. భారత దేశ కీర్తి ప్రతిష్టలను మరింతగా ఇనుమడింప చేసేవి మన సంస్కృతి, విలువలే. అలాంటి మన దేశ సంస్కృతిని ప్రపంచ దేశాల ముందు ఉంచిన ఘనత మోదీకే దక్కింది. మన విలువలను కాపాడుకోవాలి.. భావితరాలకు అందించాలి. ఆధ్యాత్మికతతో కూడిన వికసిత్ భారత్ సాధించాలని ప్రధాని ప్రయత్నిస్తున్నారు.. ఆయనకు సహకరిద్దాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం.. 20 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయంలోకి వస్తున్నారు. రసాయన రహిత పంటలను ప్రజలకు అందించే లక్ష్యంతో పని చేస్తున్నాం. ప్రజారోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టును అమలు చేస్తున్నాం. సంజీవనిలో భాగంగా యోగాసాధన, ప్రాణామయం వంటివి కూడా చేరుస్తున్నాం. సంజీవని కార్యక్రమంలో రోగ చికిత్స కంటే.. రోగ నివారణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. దేవతల రాజధాని అమరావతి స్ఫూర్తితో ప్రజా రాజధానిని నిర్మిస్తున్నాం. రాజధానికి భూములిచ్చిన రైతులకు ధన్యవాదాలు. నెట్ జీరో విధానంలో కాలుష్య రహిత రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. రాజధాని ప్రాంతంలో అభివృద్ధితో పాటు ఆధ్యాత్మికతకు, పర్యాటకానికి పెద్ద పీట వేస్తున్నాం. నివాస యోగ్య ప్రాంతంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. అమరావతి భవిష్యత్ నగరం."అని సీఎం చెప్పారు.

**దేశం కోసం ప్రధాని పని చేస్తున్నారు... చంద్రబాబు సహకరిస్తున్నారు: రామ్ దేవ్ బాబా..** ఉండవల్లి గుహల వద్ద తన శిష్యులతో కలిసి యోగాభ్యాసం నిర్వహించిన రామ్ దేవ్ బాబా సీఎం చంద్రబాబు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా రామ్ దేవ్ బాబా మాట్లాడుతూ..." యోగా మన దేశానికి గర్వకారణం. సీఎం చంద్రబాబు ముఖ్య అతిధిగా రమ్మన్నారు.. కానీ యోగా అతిథిగా వచ్చాను. ఈ వయస్సులో కూడా చంద్రబాబు ఆరోగ్యంగా ఉన్నారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి, విజన్ కలిగిన ముఖ్యమంత్రి. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. ఏక్ భారత్... శ్రేష్ట్ భారత్ అనే నినాదంతో ప్రధాని పని చేస్తున్నారు.. దానికి చంద్రబాబు సహకరిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్ కోసం కృషి చేస్తూ.. భారతదేశాన్ని విశ్వగురుగా నిలిపేందుకు ప్రధాని చేస్తున్న కృషికి చంద్రబాబు తోడయ్యారు. చంద్రబాబు తరహాలో ప్రతి ముఖ్యమంత్రి పని చేస్తే వికసిత్ భారత్ 2047 లక్ష్యం ముందుగానే సాకారం అవుతుంది. ప్రజా రాజధాని అమరావతి.. ఇప్పుడు యోగ రాజధాని అయింది. రాజధానిని పచ్చదనంతో విలసిల్లేలా నిర్మిస్తున్నారు. స్విట్జర్లాండ్ దేశంలో ఉన్నటువంటి అందాలు అమరావతిలో ఉన్నాయి. ఉండవల్లి గుహల్లో కొలువైన పద్మనాభ స్వామిని దర్శించుకున్నాను. ఇక్కడి అరటి, మామిడి పండ్లు చాలా రుచిగా ఉన్నాయి. ప్రకృతి వ్యవసాయాన్ని సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారు. సీఎం చంద్రబాబు ప్రకృతి ప్రేమికుడు, సాంస్కృతిక ప్రేమికుడు, యోగ ప్రేమికుడు సర్వజన ప్రేమికుడు. చంద్రబాబు యోగి, కర్మయోగి."అని రామ్ దేవ్ బాబా అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## బహుళ విషయ విద్యే భవిష్యత్తు: డబ్ల్యూపీఓ (గోవా)






**విజయవాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులను కేవలం తొలి ఉద్యోగానికి మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఎదురయ్యే వృత్తి మార్పులకు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని డబ్ల్యూపీఓ (గోవా) ప్రతినిధులు డాక్టర్ రోహిణి బలేరావు, డాక్టర్ గణేష్ జాదవ్ పేర్కొన్నారు. శనివారం విజయవాడ బందరు రోడ్డులోని హోటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 20న నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులతో ఉన్నత విద్య భవిష్యత్తుపై చర్చ జరిగిందన్నారు. బహుళ విషయ (ట్రాన్స్ డిసిప్లినరీ) విద్యా విధానం ద్వారా విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు, మార్పులకు అనుగుణంగా వ్యవహరించే సామర్థ్యాన్ని పెంపొందిస్తున్నట్లు తెలిపారు. ఏఐ, సాంకేతిక మార్పుల నేపథ్యంలో జీవితకాల అభ్యాసం, బహుళ రంగాల పరిజ్ఞానం, నాయకత్వ లక్షణాలు భవిష్యత్తు విజయానికి కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం డబ్ల్యూపీఓ (గోవా)లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (బి.టెక్), బ్యాచిలర్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ (ఆనర్స్), ఇంటిగ్రేటెడ్ ప్రొడక్ట్ డిజైన్లో బి.డిజైన్, కమ్యూనికేషన్ డిజైన్ బి. డిజైన్, సైకాలజీలో బి.ఎస్సి (ఆనర్స్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం లో అందరూ పాల్గొనండి



**నూజివీడు,జూన్ 20 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణ పరిధిలోని డి ఎ ఆర్కళాశాల ఆవరణములో ఈనెల 21వ తేదీ ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె పీరయ్య తెలిపారు. నూజివీడులో ఆయన శుక్రవారం మాట్లాడుతూ మున్సిపల్ ప్రత్యేక అధికారి సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న ముఖ్యఅతిథిగా ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాంతానికి చెందిన ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ఇతర అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొనాలని సూచించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుంటున్న యోగా కార్యక్రమం ప్రజలందరికీ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందిస్తుందన్నారు. శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలంతా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

## రక్తదానం చేయండి ప్రజల ప్రాణాలు కాపాడండి



**తిరువూరు,జూన్ 20 (వార్తాప్రభ) :** తిరువూరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ జనరల్ సెక్రటరీగా పని చేసిన వై తారక నాథ్ 22వ వర్ధంతి సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ సభ్యులు అందరూ కలిసి డాక్టర్స్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ సెంటర్ నందు బ్లడ్ డొనేషన్ చేశారు అనంతరం డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు గారు మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ సెక్రటరీ స్వర్గయ వై తారకనాథ్ 22వ వర్ధంతి సందర్భంగా బ్యాంకు యూనియన్ సభ్యులందరూ కలిసి ముందుకు వచ్చి రక్తదానం చేయటం ద్వారా ప్రాణా ప్రాయ పరిస్థితిలో ఎంతోమందికి ప్రాణదానం చేసినట్టు ఎన్నో కుటుంబాలకు భరోసా కల్పించినట్లు అవుతుంది రక్త దానం చేయండి ప్రాణాలను కాపాడండి మీరు ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు వేరే వారి ప్రాణాలను కాపాడుతుంది సమాజానికి మంచి జరుగుతుందని డాక్టర్ నాగేశ్వర రావు గారు తెలియజేశారు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ సభ్యులందరికీ తిరువూరు డాక్టర్స్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు

## అన్నదాత సుఖీభవ కార్యక్రమం
## లైవ్ వీక్షిస్తున్న కొర్లమండల రైతులు



**విస్సన్నపేట,జూన్ 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొర్లమండ క్లస్టర్ పరిధిలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం లైవ్ టెలికాస్ట్ ను రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కొర్లమండ కే రాజా పలువురు రైతులు పాల్గొన్నారు .

## స్మశానవాటికల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

### -ముక్కొల్లు లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



**పెడన,జూన్ 20 (వార్తాప్రభ) :** గ్రామాల్లో స్మశానవాటికలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి ప్రతి మనిషి చిట్టచివరి ప్రయాణం గౌరవప్రదంగా సాగాలనే లక్ష్యంతో పీ4 కింద ఆఖరి మజిలీ కార్యక్రమాన్ని చేపట్టామని అందుకు దాతలు చేయూతనందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి కోరారు. శనివారం ఉదయం గూడూరు మండలం ముక్కోలు గ్రామంలో పీ4 కార్యక్రమం ద్వారా దాతల సహకారంతో నిర్మించిన రుద్రభూమి భవనాన్ని పెడన శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజం లో మనతో కలిసి జీవించిన వ్యక్తికి చివరి వీడ్కోలు కూడా గౌరవప్రదంగా ఉండాలని అదే ఉద్దేశంతో జిల్లాలో స్మశానవాటికల అభివృద్ధిని పీ4 కింద ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టామని కలెక్టర్ తెలిపారు. స్మశాన వాటికల అభివృద్ధికి దాతలు ముందుకు వస్తే వారి విరాళాలతో పాటు ప్రభుత్వ పరంగా కూడా సాధ్యమైనంత మేరకు సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముక్కోలు గ్రామానికి చెందిన సమ్మెట శ్రీహరి తన తండ్రి జ్ఞాపకార్థం రుద్రభూమిలో భవనం నిర్మాణం దహనకాండ నిర్వహణకు అవసరమైన ఫ్రీజర్ బాక్స్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా ప్రజల తరపున, ముక్కోలు గ్రామ ప్రజల తరపున శ్రీహరి కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమంలో భాగస్వాములైన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఇతర గ్రామాల ప్రజలు కూడా తమ తల్లిదండ్రులు తాతలు అమ్మమ్మలు లేదా కుటుంబ సభ్యుల పేర్లపై స్మశానవాటికల అభివృద్ధికి ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దాతల సహకారంతో అభివృద్ధి చెందిన స్మశానవాటికలు ఆయా గ్రామాలకు శాశ్వత ఆస్తులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమ్మెట శ్రీహరి చేపట్టిన కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని మంది దాతలు గ్రామాల్లో స్మశానవాటికల అభివృద్ధికి చేయూతనందించాలని పీ4 కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. పెడన నియోజకవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముక్కోలు గ్రామంలో ఇప్పటికే సీసీ రోడ్ల నిర్మాణం పూర్తిచేయడంతో పాటు విలేజ్ హెల్త్ క్లినిక్ను ప్రారంభించి సేవలు అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ భవనం నిర్మాణం కూడా పూర్తయిందన్నారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని వాటన్నింటినీ దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో పంచాయతీ భవనం సచివాలయ భవనం లేకపోవడంపై గ్రామ పెద్దలు ప్రజలు దృష్టికి తీసుకువచ్చారని ఇటీవల వచ్చిన ప్రత్యేక గ్రాంట్లో వాటి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. త్వరలోనే నిధులు మంజూరై గ్రామానికి సచివాలయం, పంచాయతీ భవనం ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సమ్మెట రాఘవ ప్రసాద్ మాజీ జెడ్పిటిసి బూరగడ్డ శ్రీ కుమార్ గోల్డ్ ప్రిన్స్ పారిశ్రామికవేత్త చలమలశెట్టి నరసింహారావు గోపి నాగబాబు తదితర నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుందాం

### -గిరిజన సంక్షేమ డైరెక్టర్ ఐఏఎస్ సదా భార్గవి






**విస్సన్నపేట,జూన్ 20 (వార్తాప్రభ) :** గిరిజన తండాల ఆరోగ్యం సంపద సృష్టి అభివృద్ధి ఉత్తమ విద్య లక్ష్యంగా సమిష్టి కృషితో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరం చేయి చేయి కలుపుదామని గిరిజన సంక్షేమ డైరెక్టర్ ఐఏఎస్ సదా భార్గవి చంద్రుపట్ల గ్రామంలో గిరిజన తండాలో మాట్లాడారు. ఎమ్మార్వో కే లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు, స్పెషల్ ఆఫీసర్ వ్యవసాయ శాఖ ఏవో జి రాజలక్ష్మి, వీటితోపాటు ఆరోగ్యశాఖ ఆర్ఎస్ డబ్ల్యు ఎక్సైజ్ తదితర శాఖల సమన్వయంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల ద్వారా సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి తండాలకు వసతులు కల్పిస్తామన్నారు. ఆడపడుచులకు ఆసక్తి కలిగిన రంగాలలో శిక్షణ ఇచ్చి వారితో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని గతంలో కుట్టి శిక్షణ ఎంబ్రాయిడరీ తదితర అంశాలలో శిక్షణ తీసుకున్న వారు ఉంటే వారినే గ్రూపుగా తయారుచేసి మరికొందరికి శిక్షణ ఇస్తూ గతంలో వారు సంపాదించే సంపాదనను మించి అదనంగా సంపాదించుకునే విధంగా ఆర్థిక చేయూత అందిస్తూ అవకాశాలు కల్పిస్తామన్నారు. చండుపట్ల వంతెనపై సప్త ఏర్పాటు చేస్తామని నిర్మాణం కానీ రహదారులు పైన సిసి రోడ్లను నిర్మించేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. తాను మరోసారి వచ్చే సమయానికి కొన్ని పనులు పూర్తి అవుతాయన్నారు. చశీద్రుపట్ల గిరిజన తండాకు సంబంధించి గ్రామపంచాయతీ విభజన లో భాగంగా ఉన్న రెండు చెరువులలో సగంభాగాన్ని తమ పంచాయతీ పరిధిలోకి అనుసంధానం చేయాలని గ్రామ పెద్ద సూర్య నాయక్ కోరడంతో శాఖ పరంగా ఫైల్ పంపాలని అధికారులను ఆమె ఆదేశించారు. విభజిత గ్రామపంచాయతీలకు గ్రామపంచాయతీ విడగొట్టిన సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్న ఆర్థికపరంగా పంచాయతీ ఆదాయం విభజన జరగకపోవడంతో మెయిన్ పంచాయతీ చంద్రుపట్ల గ్రామానికి జమ అవుతున్నాయని చశీద్రుపట్ల ఎల్టిగా అన్ని రికార్డులు కూడా ఆర్థిక వనరులు శాఖా పరంగా విభజించాలని కోరాటంతో ప్రత్యేక అధికారి తీర్మానం చేసి మండల ప్రజా పరిషత్ ద్వారా రెవెన్యూ శాఖ తీర్మానంతో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపవలసిందిగా ఆమె ఆదేశించారు. అనంతరం గ్రామంలో పలు వీధులలో ఆమె పర్యటించి ప్రజల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, ఆర్ఐ సుజాత, ఈవో మధు, వీఆర్వో జమలయ్య భూక్యా వెంకటేశ్వరరావు, బాణావత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## కొండంత అండగా ఉంటాం వైసీపీ పెద్దల భరోసా

### -రాష్ట్ర వైసీపీ కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి



**విస్సన్నపేట,జూన్ 20 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో నందేటి శ్రీనివాసరావు హృదయ సంబంధిత శస్త్ర చికిత్స అనంతరం తన స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటున్నందున రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఓలేటి దుర్గారావు ఎంపీపీ గద్దల మల్లయ్య, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ శిరసాని ప్రకాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పీ లక్ష్మయ్య, మేధావుల సంఘం అధ్యక్షులు ఏ లాలయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు తదితరులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసిపి పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తను తన కుటుంబ సభ్యుడిగా భావిస్తుందని అధికారం ఉన్నా లేకున్నా వారికి కష్టాలలో సైతం అండగా ఉంటుందని అన్నారు. ముస్లిం సీనియర్ నాయకులు దస్తగిరి, కాపు సామాజిక వర్గ సీనియర్ నాయకులు రెడ్డి నటరాజ్, తిరువూరు ఏఎంసీ మాజీ డైరెక్టర్ రెడ్డి శేషగిరి, సహకార సంఘం మాజీ అధ్యక్షులు రెడ్డి ముత్యాల రావు, అబినేని కృష్ణ మాజీ వార్డ్ మెంబర్లు పిల్లి రాజేష్, లకుశీ పవన్, శీలంశ్రీను, హరి ఆలీ బాజీ యూత్ నాయకులు సానం సతీష్ పెండెం విక్రమ్ సీనియర్ నాయకులు రామవరపు శ్రీనివాస రావు, ఆర్ దుర్గా ప్రసాద్ కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తరచూ ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు



**తిరువూరు,జూన్ 20 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ పోలిశెట్టిపాడు --కాకర్ల మధ్యఎన్హెచ్ఏఐ-30 హైవేపై ప్రమాదాల ముప్పు.. వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలవిజ్ఞప్తి ఏ.కొండూరు,మండలంలోనిపోలిశెట్టిపాడు--కాకర్ల గ్రామాల మధ్య ఉన్న ఎన్హెచ్ఏఐ-30 జాతీయ రహదారి ప్రమాదాలకునిలయంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇబ్రహీంపట్నం మీదుగా ఉత్తర భారత రాష్ట్రాలకు వెళ్లే ఈ ప్రధాన జాతీయ రహదారిపై ప్రతిరోజూ భారీ సంఖ్యలో లారీలు, కంటైనర్లు, బస్సులు తదితర భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ముఖ్యంగాబ్రిడ్జిసమీపంలో ఎత్తుపల్లాలుఏర్పడటంవల్లభారీవాహనాలు ఒక్కసారిగా భారీ కుదుపులక ంగురవుతున్నాయి. దీంతోవాహనాల నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉండటంతో పాటు ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాలకు కారణమవుతున్న ప్రాంతాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ప్రజలుపేర్కొంటున్నారు. టోల్ ఫీజులు వసూలుచేస్తున్న ప్పటికీరహదారిపైప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తక్షణచర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జి సమీపంలోని సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించి రహదారినిమరమ్మతు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, వేగ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయాలని ప్రజలుకోరుతున్నారు. అలాగే జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీ శా వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేకంగా పరిశీలన నిర్వహించిప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముందస్తు చర్యలు తీసుకుంటే విలువైన ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## మృతురాలు కటుంబానికి పండ్ల వర్తక సంఘంచే అర్థిక సహాయం



**గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** పండ్ల వ్యాపార వర్తక సంఘ సభ్యురాలు, నిమ్మకాయల వ్యాపారి కొండేటి ఝాన్సీరాణి అకాల మరణం చెందడంతో పండ్ల వ్యాపార వర్తక సంఘం అధ్యక్షుడు గోకరకొండ బలరామ్ అధ్వర్యంలో అర్థిక సహాయం అందజేశారు. శనివారంపండ్ల వ్యాపార వర్తక సంఘం తరపున మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25,000 అర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గోకరకొండ బలరామ్ మాట్లాడుతూ ఝాన్సీరాణి ఎన్నో సంవత్సరాలుగా పండ్ల వ్యాపారంలో పనిచేస్తూందన్నారు. ఆమె మరణం పండ్ల వ్యాపార రంగానికి తీరని లోటని, కుటుంబ సభ్యులు ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పండ్ల వ్యాపార వర్తక సంఘం సభ్యులు గుండు వెంకట్రావు, నయనాల చిన్న, పెద్ది కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ వి పల్లి లో స్వర్ణంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర పాల్గొన్న కృష్ణప్రసాద్



**పెడన,జూన్ 20 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పెడన మండలం ఎస్.వి. పల్లి గ్రామంలో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ శనివారం పాల్గొన్నారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి అనంతరం వంటగది పరిసరాల పరిశుభ్రతను స్వయంగా పరిశీలించారు. అంగన్వాడీ పిల్లలతో ఆత్మీయంగా మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. స్థానిక యువత మహిళలు సిబ్బందితో కలిసి గ్రామాన్ని క్లీన్గా ఉంచేందుకు "స్వచ్ఛత ప్రతిజ్ఞ" చేయించారు. ?పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన పెడన నియోజకవర్గాన్ని నిర్మించడమే మన అందరి బాధ్యతఅన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు శలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ పూసా వెంకయ్య యరగని వీరరాఘవులు పడమట ఘంటయ్య మురాల ఫణి అంగన్వాడి కార్యకర్త గ్రేస్ తదితరులు పాల్గొన్నారు..

## రైతన్నలకు ఆర్థిక భరోసా పీఎం కిసాన్ పథకం



**విస్సన్నపేట,జూన్ 20 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఏడి కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం గురించి వస్తున్న లైవ్ టెలికాస్ట్ ను కూటమి సభ్యులు రైతులు విని అవగాహన కల్పించుకున్నారు. వ్యవసాయ శాఖ ఏడి శశికళ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయటమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు విస్సన్నపేట క్లస్టర్ ఇంచార్జ్ నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను ), ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆకుల రాధాకృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్, టిడిపి సీనియర్ నాయకులు పలకాని సత్యనారాయణ, రామినేని రామారావు, తిరువూరు ఏఎంసీ డైరెక్టర్ అబ్బినేని బాబు, ఏ ఈ ఓ ఉషారాణి పలువురు తదితరులు పాల్గొన్నారు.

## మద్దాయి కుంట హైస్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**హనుమాన్ జంక్షన్,జూన్ 20 (వార్తాప్రభ) :** మద్దాయి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దారపరెడ్డి భాస్కరరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ2014 లో ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదించగా 2015 వ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం జూన్ 21న భారత దేశంంతా, అంతర్జాతీయ యోగా దినోత్సవం క్రమం తప్పకుండా ఘనంగా నిర్వహించుకుంటున్నాం. యోగా ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, శారీరక ఆరోగ్యం మానసిక దృఢత్వం, ఒత్తిడిని తగ్గించుకోవడం, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మరియు తెలుగు ఉపాధ్యాయులు యు. శివ నాగరాజు స్వయంగా వివిధ యోగాసనాలు వేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సూర్య నమస్కారాలు,వజ్రాసనం,తాడాసనం,హలాసనం, బాలామచలనాసనం, సీతకొక చిలుక ఆసనం నౌకాసనం,తదితర ఆసనాల ద్వారా శరీరం సరళంగా ఉంటూ రోగాలు రాకుండా ఉంటాయని కాబట్టి ప్రతి ఒక్కరు పాఠశాల దశ నుంచి యోగ గురించి అవగాహన పెంపొందించుకొని తమ కుటుంబం మరియు పరిసరాలు కుటుంబాలకు అవగాహన కల్పించాలని తద్వారా ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించగలమని ప్రధానమంత్రి స్ఫూర్తిని వాడవాడలా రగిలించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. యోగ ప్రక్రియల వలన కోపం, తగ్గుతుంది, దృఢనిర్ణయాలు తీసుకోవడానికి బాగా దోహదపడుతుందని తెలుగు ఉపాధ్యాయ శివ నాగరాజు తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజు వివిధ యోగాసనాలను ప్రాక్టీస్ చేయాలని సూచించారు.

## సర్ ప్రకియ వేగవంతం చేయాండి - ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** ఎన్టిఆర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి 11వ చెస్ పోటీలను విజయవంతం చేయాలని ఎన్టిఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో కమిటి సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్తో కలసి అయన మాట్లాడుతూ స్టేడియం క్రీడాక్యాలెండర్లో భాగంగా ఈ నెల 28వ తేది 11వ ఎన్టిఆర్ వె-ంమోరియల్, రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ పోటిలను నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ పోటిలు 7సం॥లు 9సం॥లు, 11, 15 సం॥ల లోపు బాలబాలికలకు జరుగుతయాన్నారు. ప్రతేక బహుమతులు మెత్తం ప్రైజ్ మనీ రూ.60వెల్ అందించడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాని వినియోగించుకోవలన్నారు.

SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS
డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

ప్రొ॥ జాహ్నవి వీర్ల
+91 99499 23337
సందీప్ ఫ్యాషన్స్
మా వద్ద అన్ని రకముల
లేడీస్ రెడిమేడ్స్, శారీస్ మరియు కిడ్స్ వేర్ లభించును
చింతాస్ ప్లాజా, ఐ.డి.బి.ఐ బ్యాంక్ క్రింద, రావి టెక్స్‌టైల్స్ ప్రక్కన నెహ్రూచౌక్, గుడివాడ, కృష్ణాజిల్లా - 521301



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 75 | ది. 21-6-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 75 | Date : 21-6-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |

# పాడి రైతుకు భరోసా

● 27 లక్షల మంది విద్యార్థులకు 'విజయ' పాలు ● పాడి రైతులకు బకాయిల్లేని పేమెంట్లు
● లాభసాటిగా తెలంగాణ పాడి పరిశ్రమ ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,జూన్ 20 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీనం సాగిస్తున్న రైతులను ఆదుకోవడంతో పాటు విజయా డైరీనీ ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రజాప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలోని పాడిపరిశ్రమను ఆదుకోవాలని, పాల ఉత్పత్తులపై ఆధారపడిన వారి జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రజాప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటను ఈ సందర్భంగాఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,అంగన్ వాడీ కేంద్రాలకు విజయ డెయిరీ నుంచి పాలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంంలో డిప్యూటీ సీఎంతో పాటు పశు సంవర్థక శాఖా మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో పాల వినియోగం, సేకరణ, రైతులకు చెల్లించాల్సిన బిల్లులపై లోతైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పాల వినియోగం, కొత్తగా ప్రభుత్వం ప్రకటించిన మేరకు వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న 27 లక్షల మంది విద్యార్థులకు పాలను అందించే అంశంపై అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం పాల ఉత్పత్తికి సంబంధించి ఖచ్చితమైన లెక్కలు తీసుకురావాలని అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పాలిచ్చే పశువుల అసలు సంఖ్యను గుర్తించాలని ఆదేశించారు. పాలిచ్చే పశువుల ద్వారా వస్తున్న వాస్తవ ఉత్పత్తిని లెక్కగట్టి సమగ్ర నివేదికను తదుపరి సమావేశంలో ఇవ్వాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశించారు. రైతుల నుంచి సేకరించే పాల ధరపై స్పష్టమైన విధానం ఉండాలన్నారు. రైతులకు బకాయులు లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలన్నారు. పాఠశాలలకు సరఫరా చేసే పాలకు సంబంధించిన బిల్లులను సంక్షేమ శాఖలు నేరుగా ఆయా విభాగాలకే బదిలీ చేయాలని చెప్పారు. దీనివల్ల రైతులకు ఎలాంటి బకాయిలు ఉండవని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పాడి పరిశ్రమ మీదే ఆధారపడతారని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో పాడి రైతులకు సమయానికి డబ్బులు చెల్లిస్తే.. వారి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అవుతుంది.. డైరీకి నమ్మకంతో పాలు పోస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చేందుకు, పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచేందుకు ఆధునిక పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు. రైతులకు వ్యవసాయం పైనే కాకుండా, పాడి పరిశ్రమ ద్వారా అదనపు జీవనోపాధి కల్పించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.

# రైతులతో కలిసి నిధులు విడుదల చేయటం సంతోషంగా ఉంది

## –డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

● తొలి విడత 'అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్' నిధులు విడుదల
● కాకినాడ జిల్లా రైతుల ఖాతాల్లోకి జమ చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





**కాకినాడ, జూన్ 20 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా పరిధిలోని రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడి సాయంగా అందిస్తున్న 'అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్' పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత నిధులను విడుదల చేశారు. కాకినాడ జిల్లావ్యాప్తంగా 2.73 లక్షల రైతు కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతుండగా, రూ. 99.58 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. శనివారం మన ఊరు మాటా మంతి కార్యక్రమంలో ప్రాధాన్యతాంశంగా 'అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్'ను తీసుకున్నారు. రైతులతో కలిసి ఈ మొత్తం నిధులు విడుదల చేశారు. తొలి విడత ఆర్థిక సాయం కింద రాష్ట్రవ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 7,000 చొప్పున జమ కానున్నాయి. అందులో కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం 5 వేలు అందజేస్తుంది. అన్నదాత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏటా మూడు విడతల్లో రూ. 6 వేలు అందజేస్తుండగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మరో రూ. 14,000 కలిపి ఏడాదికి రూ. 20 వేల చొప్పున పెట్టుబడి సాయం కింద అందజేస్తోంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ వరుసగా రెండో ఏడాది అన్నదాతకు అండగా నిలవడం రైతు సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న సంకల్పానికి నిదర్శనమని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రైతులతో కలసి నిధులు విడుదల చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీలు లింగమనేని రమేష్, వల్లభనేని బాలశౌరి, ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మెట్రో పై మరోసారి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 20 (వార్తాప్రభ) :** హైదరాబాద్ మెట్రో రైల్ పెండింగ్ అంశాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. మెట్రో ఫేజ్–2, ఐఆర్ఎఫ్‌సీ ఫైనాన్సింగ్‌కు సంబంధించిన అంశాలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని కోరారు. జూన్ 20న ఆయనకు మరో లేఖ రాశారు. జూన్ 16న తాను రాసిన లేఖలో హైదరాబాద్ మెట్రో రైల్‌కు సంబంధించిన సమస్యలను ప్రస్తావించానని సీఎం గుర్తుచేశారు. పెండింగ్ అంశాలపై త్వరితగతిన పరిష్కారం అవసరమని, అందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని, ఆ సమయంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని కిషన్‌రెడ్డిని కోరారు. మెట్రో టేకోవర్, ఐఎఫ్ ఆర్ సీ తో రుణ ఒప్పందాలు, మెట్రో ఫేజ్ 2 ప్రతిపాదనల ప్రతులను కూడా తాను తీసుకువస్తానని సీఎం ఈ లేఖ ద్వారా తెలియజేశారు. సమావేశం ఏర్పాటు చేసి తనకు సమాచారం ఇవ్వాలని కిషన్‌రెడ్డిని కోరారు.

# మక్కాయాత్ర దిగ్విజయంగా జరుపుకోవాలి

## మక్కాయాత్ర చేస్తున్న మంత్రి ఎన్ ఎండి ఫారుక్ కు ముస్లిం పెద్దల సత్కారం



**ఇబ్రహీంపట్నం, జూన్ 20 (వార్తాప్రభ) :** కుటుంబ సమేతంగా మక్కా యాత్ర కు వెళ్తున్న రాష్ట్ర మైనార్టీ మరియు న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూఖ్ ను ముస్లిం మత పెద్దలు ఘనంగా సత్కరించారు. హైదరాబాదులో ఆయన నివాసంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మెన్ ఫరూఖ్ షిబ్లీ, రాష్ట్ర అహలే సున్నతుల్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబా మంత్రిని పూలమాలవేసి, శాలువాతో సన్మానించారు. మక్కాయాత్ర దిగ్విజయంగా జరుపుకోవాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజల కొరకు ప్రార్థించాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా హుస్సేన్, ప్రభుత్వ ఖాజీ హాఫీజ్ అబ్దుల్ సమద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు గాలికొదిలి విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు.

● జగ్గంపేటలో అభివృద్ధి గోరంత అవినీతి కొండంత. ● పాటంశెట్టి సూర్యచంద్ర



**కిర్లంపూడి,జూన్ 20 (వార్తాప్రభ) :** గెలుపే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు వందలాది హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని జగ్గంపేట నియోజకవర్గం కంటెస్టెంట్ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అరకొర పనులు చేసి, పూర్తిగా హామీలు నెరవేర్చినట్టు మహాసభలు నిర్వహించడం ప్రజలను మోసం చేయడమే అన్నారు.?ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రధాన హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని సూర్యచంద్ర విమర్శించారు.?మహిళలకు ప్రతి నెల ఇవ్వాల్సిన 1500 'మహాశక్తి' పథకం,?నిరుద్యోగులకు నెలకు 3000 భృతి ఇస్తామన్న హామీ ఏ తీరానికి చేరిందన్నారు. కౌలు రైతులకు 20,000 సాయం,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామన్న మాట ఏమైందని సూర్యచంద్ర ప్రశ్నించారు. వృద్ధులు,వితంతువులు, వికలాంగుల పింఛన్ల పరిస్థితి ఏంటని, కాపు,ఎస్సీ, బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా ఉత్సవాలు ఎలా చేసుకుంటారని సూర్యచంద్ర ప్రశ్నించారు.జగ్గంపేట నియోజకవర్గంలో 25 వేల ఇళ్లు నిర్మిస్తాం.25 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తాం" అని నమ్మబలికిన ఎమ్మెల్యే, ఆయన కుమారుడు జ్యోతుల నవీన్ కుమార్ ఇప్పుడు ఆ హామీలను పూర్తిగా మర్చిపోయారని సూర్యచంద్ర మండిపడ్డారు.హామీల అమలులో సున్నా సాధించిన వీరు 200 కోట్ల అవినీతి మార్కును దాటి దోపిడీలో మాత్రం రికార్డు సృష్టించారని ఆరోపించారు.ఎన్నికల ముందు ఏలేరు నది ఆధునీకరణ చేస్తామన్నారు,తీరా గెలిచాక ఏలేరులోని ఇసుక మొత్తాన్ని దోచేస్తూ ఇసుక మాఫియాగా మారారన్నారు.మల్లవరం ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామన్నారు నేటికీ పనులుమొదలుపెట్టలేదన్నారు. ఎన్నికల ముందు ?కిర్లంపూడి, గోకవరం మండలాల్లో డిగ్రీ కాలేజీలు ఏర్పాటు అన్నారు నేడు ఆ ఊసే లేదు. గెలిచిన వెంటనే గోకవరంలో ఫైర్ స్టేషన్, సంత మార్కెట్ నిర్మిస్తామన్నారన్నారు.గెలిచి రెండేళ్లయిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుంది. గ్రామాల్లో సీసీ డ్రెయిన్లు నిర్మిస్తామన్న మాట నీటిమూటలైందన్నారు.స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఆయన కుమారుడు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో జరిగింది కేవలం 10 శాతం అభివృద్ధే.. కానీ అవినీతి మాత్రం 90 శాతం జరిగిందన్నారు.ప్రజా సమస్యలపై గళమెత్తుతూ, అవినీతిని ప్రశ్నిస్తున్న తమపై తప్పుడు కేసులు బనాయించడం చేతగానితనానికి నిదర్శనమన్నారు.కేసులకు భయపడే పనిలేదని ప్రజలకు సమాధానం చెప్పి తీరాల్సిందేనని సూర్యచంద్ర స్పష్టం చేశారు.రేపు జగ్గంపేటలో జరగబోయే కూటమి విజయోత్సవ మహాసభ వేదికగా.. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ వాగ్దానాన్ని ఏ తేదీలోగా, ఎప్పటిలోగా పూర్తి చేస్తారో స్పష్టమైన 'యాక్షన్ ప్లాన్' ప్రకటించాల్సిన బాధ్యత శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూపై ఉందని, ప్రజలకు సమాధానం చెప్పి తీరాలని పాటంశెట్టి సూర్యచంద్ర డిమాండ్ చేశారు.

# ఆర్జీయూకేటీ నూజివీడులో ముగిసిన కౌన్సిలింగ్



**నూజివీడు, జూన్ 20 (వార్తాప్రభ) :** ఆర్జీయూకేటీ నూజివీడులో 2026-27 విద్యా సంవత్సరానికి చేపట్టిన కౌన్సిలింగ్ ప్రక్రియ శనివారంతో ముగిసింది. కౌన్సిలింగ్ రెండోరోజు 500 మందికి కాల్ లెటర్లు పంపగా 440 మంది కౌన్సిలింగ్ నిమిత్తం హాజరయ్యారు. ఈరోజు కౌన్సిలింగ్ లో బాలికలు 319, బాలురు 120 కలిపి మొత్తం 439 మంది అడ్మిషన్ పొందారు. రెండు రోజులు జరిగిన కౌన్సిలింగ్ లో మొత్తం 881 మంది అడ్మిషన్ పొందారు. ఇందులో అమ్మాయిలు 630 మంది, అబ్బాయిలు 251 మంది సీట్లు పొందారు. ఇంకా మిగిలిన సీట్ల వివరాలు, రెండవ దఫా కౌన్సిలింగ్ వివరాలు త్వరలో వెల్లడిస్తారు. ఈ ప్రవేశాల ధ్రువ పత్రాల పరిశీలనను ఉపకులపతి ఆచార్య లక్ష్మీ నారాయణరావు ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ మరియు ప్రవేశాల కన్వీనర్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్ పర్యవేక్షించారు. ప్రవేశాల చైర్మన్ మరియు నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య గోపాలరాజు, అకడమిక్ డీన్ డా. చిరంజీవి, పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. రెండు రోజుల ధ్రువ పత్రాల పరిశీలనలో ఫైనాన్స్ ఆఫీసర్ డా. శ్రీనాథ్, డీఎస్డబ్ల్యు డా. రాజేష్, డా. దుర్గాభవాని, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అర్జునరావు, ఇంకా వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## CHANGE OF NAME

I,Biradar Pooja D/O biradar kasinadh Hno-2-1-50/162, shamishiguda mahankalinagar Kukatpally medchal Malkajgiri dist. Have Changed My Name From Chitmute pooja To Biradar pooja, D/o Biradar kasinadh . For all purposes

## చెక్కుబుక్ పోయినది

గుంటూరు జిల్లా, మంగళగిరి రూరల్ మండలం, నూతక్కి గ్రామం, డోరు నెం.4-245 కాపురస్తులు భీమిరెడ్డి రామిరెడ్డి గారి కుమారుడు భీమిరెడ్డి సాంబిరెడ్డి అను నేను బైక్‌పై విజయవాడ, మొగల్రాజపురంలోని కెనరా బ్యాంకుకు వెళ్తుండగా, మార్గమధ్యంలో బైక్‌కు తగిలించిన కవర్‌లో ఉన్నటువంటి కెనరా బ్యాంకు మొగల్రాజపురం బ్రాంచి వారి చెక్కు నెం.531000తోపాటు కెనరా బ్యాంకు వారు జారీచేసిన కొత్త చెక్కుబుక్‌తో సహా పోయినది. వెంటనే చుట్టుప్రక్కల ఎక్కడ వెదకిననూ చెక్కు బుక్ గల కవర్ కనపడలేదు. కావున ఎవరికైనా కవర్ కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు చెక్కులను ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9951237300

## CHANGE OF NAME

I RUDRAANSH REDDYPOGU S/O R SUDHAKAR Hno-12-6-2/8 VIVEK NAGAR Kukatpally, Medchal Malkajgiri Dist. Have Changed My Name From REDDY POGU SREEKSHITH TO RUDRAANSH REDDYPOGU.As per Aadhaar. For all purposes

## NAME AND DATE OF BIRTH CORRECTION NOTICE

I, VOMMI DURGA PRASAD, S/o Vommi Satyanarayana, Mother Vommi Rajeswari residing at D.No. 17-7-16, 2nd Street, Sanjay Nagar, Kakinada, Andhra Pradesh, hereby declare that my old name was DURGA PRASAD OMMI and my present name is VOMMI DURGA PRASAD.I further declare that my Date of Birth has been recorded as 16-03-1993 in my SSC (10th Class) Certificate, whereas my correct Date of Birth is 16-03-1992.Henceforth, I shall be known as VOMMI DURGA PRASAD and my correct Date of Birth shall be treated as 16-03-1992 for all official and legal purposes.

By : VOMMI DURGA PRASAD
Mobile : 8919616039

## దస్తావేజులు పోయినవి

కృష్ణాజిల్లా పెడన మండలం చెన్నూరు గ్రామపంచాయతీ కి చెందిన నాకు సంబంధించిన అనగా ఉమ్మడిశెట్టి గీత w/o రామకృష్ణప్రసాద్ దస్తావేజులు పోయాయి. జూన్ 9 2026 వ తేదీన చెన్నూరు నుంచి పెడన కు ఆటోలో ప్రయాణం చేస్తుండగా 0.49 సెంట్లు విస్తీర్ణం గల భూమికి సంబందించిన 583/2015 నంబరుగల దస్తావేజులు మధ్యలో జారిపోయాయి. ఇవి దొరికినవారు నా ఫోన్ నంబరుకు తెలియపరచగలరు.

ఉమ్మడిశెట్టి గీత, సెల్ : 9491441929

## ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ పోయినది

నేను, శ్రీ పడవల శశాంక్, తండ్రి శ్రీ పడవల వెంకట రత్నారావు, వయస్సు సుమారు 21 సంవత్సరాలు, నివాసం డి.నెం. 6-126/1, కొండారెడ్డి వీధి, వుయ్యూరు, కృష్ణా జిల్లా -- 521165, నా అసలు ఇంటర్మీడియట్ సర్టిఫికేట్, హాల్ టికెట్ నెం. 2305238463, ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా మండలి వారు జారీ చేసినది పోయినది. నేను 2023 సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యను విజయవంతంగా పూర్తి చేశాను. నా ఒరిజినల్ సర్టిఫికేట్ 16-06-2026 తేదీన నా నివాసం నుండి ఉయ్యూరు సెంటర్ కాటూరు రోడ్ లో గల జిరాక్స్ సెంటర్‌కు తీసుకెళ్తున్న సమయంలో పోయింది. దానిని వెతకడానికి అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ, సర్టిఫికేట్ లభించలేదు. అందువల్ల, నేను 16-06-2026 తేదీన వుయ్యూరులో నోటరీ పబ్లిక్ సమక్షంలో అఫిడవిట్ చేసి, సర్టిఫికేట్ పోయిన విషయాన్ని అధికారికంగా ప్రకటించాను. పై పేర్కొన్న సర్టిఫికేట్ ఎవరికైనా లభించినట్లయితే లేదా దానికి సంబంధించి ఏవైనా హక్కులు, అభ్యంతరాలు, క్లెయిమ్‌లు లేదా ఆసక్తులు ఉన్నట్లయితే, దయచేసి క్రింద సంతకం చేసిన వ్యక్తిని సంప్రదించగలరు. లేనిపక్షంలో, ఆ సర్టిఫికేట్ శాశ్వతంగా పోయినదిగా పరిగణించి, సంబంధిత అధికారుల వద్ద నుండి డూప్లికేట్ ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ పొందుటకు నేను చర్యలు తీసుకుంటాను.

-పడవల శశాంక్, సెల్ : 6302829928

## పేరు మరియు పుట్టిన తేదీ సవరణ ప్రకటన

నేను వొమ్మి దుర్గాప్రసాద్, తండ్రి పేరు : వొమ్మి సత్యనారాయణ, తల్లి పేరు : వొమ్మి రాజేశ్వరి, నివాసం: డి.నెం. 17-7-16, 2వ వీధి, సంజయ్ నగర్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్. నా పూర్వపు పేరు దుర్గాప్రసాద్ ఒమ్మి (DURGA PRASAD OMMI) కాగా, ప్రస్తుతం నా పేరు వొమ్మి దుర్గాప్రసాద్ (VOMMI DURGA PRASAD) గా మార్చుకున్నాను. అలాగే, నా పదోతరగతి (SSC) సర్టిఫికెట్‌లో నా పుట్టిన తేదీ 16-03-1993గా నమోదై ఉండగా, నా సరైన పుట్టిన తేదీ 16-03-1992. అందువల్ల భవిష్యత్తులో నా పేరు VOMMI DURGA PRASAD మరియు నా పుట్టిన తేదీ 16-03-1992 గా సవరించుటకు

- వొమ్మి దుర్గాప్రసాద్, మొబైల్: 8919616039

# సంపాదకీయం

## వైసీపీ కాపు స్ట్రాటజీ...కార్నర్ చేస్తూ !

పోయిన చోటనే వెతుక్కోవాలని ఒక ముతక సామెత. దీనిని ఎంతవరకూ జన సామాన్యం పాటిస్తుందో తెలియదు కానీ రాజకీయ పార్టీలు మాత్రం కచ్చితంగానే ఫాలో అవుతాయి. వారికి ఎపుడూ పోయేదే అధికారం. తిరిగి దానిని తెచ్చుకోవడమే వారి వ్యవహారం. ఆ సమయంలో సరిగ్గా పాత సామెతే వారు పదే పదే గుర్తు చేసుకుంటారు. ఇక వైసీపీ విషయానికి వస్తే ఏపీలో 2024 ఎన్నికల్లో దారుణంగా నష్టపోయింది. మితిమీరిన అతి విశ్వాసంతో నేల విడిచి చేసిన సాము గారెడీకి జనాలు ఇచ్చిన సీట్లు 11 మాత్రమే. కనీసం ప్రతిపక్ష స్థానం కూడా దక్కకుండా వైసీపీ చతికిలపడి పోయింది. ఇక తమ తప్పులు ఏమిటో వైసీపీ నేతలు ఎవరూ బాహాటంగా చెప్పరు. ఇక అధినాయకత్వం కూడా కూటమి మీదనే విమర్శలు తప్పించి తన అసలు విమర్శ చేసుకోవు అని అంతా అనుకుంటున్నారు. కానీ వైసీపీ హైకమాండ్ ఓటమిని బాగానే పోస్ట్ మార్టం చేసింది అని ఆ పార్టీ రాజకీయ వ్యూహాలే స్పష్టం చేస్తున్నాయి.వైసీపీ 2019లో గెలవడానికి 2024 లో ఓడటానికి తమ ఇమేజ్ బలం వ్యూహాలతో పాటు కాపులు కూడా ఒక ప్రధాన కారణం అని గుర్తు చేసుకుంటోంది. కాపు ఓట్లు గుత్తమొత్తంగా కూటమికి పడిపోయాయని కూడా గ్రహించింది. అందుకే కోస్తా జిల్లాలోని 101 సీట్లలో ఒక్క సీటూ దక్కలేదని కూడా వైసీపీ అర్థం అయింది. ఈ క్రమంలో కాపులను దగ్గర కావాలని వైసీపీ పక్కా వ్యూహమే రచించింది. కాపులు కనుక తమతో ఉంటే ఉత్తరాంధ్ర ఉభయ గోదావరి జిల్లాలలో మంచి విజయం ఖాయం అని గట్టిగా నమ్ముతోంది. దాంతోనే వైసీపీలో చాలా కాలంగా కాపులకు అతి ప్రాధాన్యత ఇస్తోంది. వారినే ముందు పెట్టి కూటమి ప్రభుత్వం మీద పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేయిస్తోంది. ఎవరు కాదనుకున్నా ఏపీలో రాజకీయం మొత్తం కులాల సమాహారం. కులం బట్టే రాజకీయ సీట్లూ ఓట్లూ అన్నీ ఉంటాయి. అయితే జనసేన వైపు ఉన్న కాపులు కూటమికి కూడా భారీ మెజారిటీతో గెలిపించారు. కానీ కూటమి ప్రభుత్వంలో తమకు న్యాయం జరగడం లేదని వారంతా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు వైసీపీ కాపు నేతలు అదే పనిగా కూటమిని టార్గెట్ చేస్తున్నారు. ఇక కాపుల ఆత్మీయ సమ్మేళనం పేరుతో సమావేశాలను కూడా వైసీపీలో ఉన్న కాపు నాయకులే చొరవ తీసుకుని నిర్వహిస్తున్నారు. దానికి వైసీపీ అధినాయకత్వం ఫ్రీ హ్యాండ్ ఇచ్చేసింది అని అంటున్నారు. తూర్పు కాపుల ఆత్మీయ సమావేశం పెడితే శ్రీకాకుళం వెళ్ళి వచ్చారు సీనియర్ వైసీపీ నేత బొత్స సత్యనారాయణ. ఇపుడు పశ్చిమ గోదావరి జిల్లాలో మరో సీనియర్ నేత తోట త్రిమూర్తులు 21న కాపుల కోసం సమావేశం పెడుతున్నారు. దీనిని వైసీపీకి చెందిన కాపు నేతలు మొత్తం హాజరవుతున్నారని అంటున్నారు. ఇక కూటమి ప్రభుత్వ చర్యలు కూడా వైసీపీకి కలిసి వస్తున్నాయని అంటున్నారు. కాపు కార్పోరేషన్ కి నిధులు కేటాయించకపోవడం కాపులకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు లేకపోవడం రాజకీయంగా తమకు తగిన నామినేటెడ్ పదవులు ఇవ్వకపోవడంతో కాపు సామాజిక వర్గం రగులుతోంది. దాంతో పాటుగా పవన్ కళ్యాణ్ ఇటీవల చేసిన ప్రకటనలు కూడా వారికి బాధను కలిగించాయి. తనకు కులం ముద్ర వద్దని పవన్ చెప్పడం కూడా కాపులకు మనస్తాపం కలిగిస్తే వైసీపీకి అది రాజకీయ వరంగా మారుతోంది అని అంటున్నారు.

## పశ్చిమ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఘనంగా రెవెన్యూ డే వేడుకలు






విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ఉదయం 'రెవిన్యూ డే ' పురస్కరించు కొని తహసీల్దార్ ఇస్మాయిల్ ఆధ్వర్యములో వేడుకలు నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ పొన్నూరు విజయలక్ష్మి కేక్ కటింగ్ తో తోటి కార్యాలయ సిబ్బంది తో కలసి ఘనంగా ఈ వేడుకను నిర్వహించారు.

## "ఇంద్రకీలాద్రి పై స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ"





విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల సన్నిధిలో శనివారం ఉదయం స్వచ్ఛ భారత్ కార్యక్రమమునకు అనుగుణంగా, పరిసరాలు స్వచ్ఛంగా ఉంచేందుకు గానూ రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి దేవస్థానం రాజగోపురం ముందు "స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ" జరిగింది. ఆలయములోని పలు విభాగాల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆలయధర్మకర్తలమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ),కార్యనిర్వహణాధికారి వి. కె. శీనానాయక్ ఆలయ సిబ్బందితో పరిసరాల శుభ్రత, ఆలయస్వచ్ఛత గురించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆలయసేవలో భాగంగా వివిధ ప్రదేశాలు శుభ్రం చేసి భక్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్‌ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు

**"కార్యక్రమానికి మాత్రమే ముగింపు... ఆలోచనకు కాదు"**
**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమానికి ముగింపు పలికినప్పటికీ, దాని వెనుక ఉన్న స్వచ్ఛత ఆలోచనకు ముగింపు లేదని, నగర పరిశుభ్రత కోసం ప్రజలు ఎల్లప్పుడూ పారిశుధ్య కార్మికులకు అండగా నిలవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పిలుపునిచ్చారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జెడి నగర్ ఎలక్ట్రిసిటీ కాలనీలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు మరియు పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పారిశుధ్య కార్మికులు నగరానికి నిజమైన సైనికులని, వారు ప్రతిరోజూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. వారి సేవలకు ప్రజల సహకారం తోడైతేనే నగరం మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా మారుతుందని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో ప్రారంభమైన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించిన మహోన్నత కార్యక్రమమని అన్నారు. మే 22, 2026న విజయవాడలో రాష్ట్రస్థాయి కార్యక్రమంగా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఒ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ పాల్గొని ప్రారంభించడం గర్వకారణమని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రత విషయంలో గణనీయమైన మార్పు కనిపించిందని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు చురుకుగా భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేశారని కమిషనర్ పేర్కొన్నారు.ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నాలుగు దశల్లో అమలు చేసినట్లు ఆయన వివరించారు. మొదటి దశలో (మే 22--29) రెడ్ స్పాట్లు, ఎల్లో స్పాట్ల నిర్మూలనతో పాటు విజిబుల్ క్లీన్లీనెస్‌పై ప్రత్యేక దృష్టి సారించామని, రెండో దశలో (మే 30--జూన్ 6) ప్రధాన కాలువలు, డ్రైన్ల శుభ్రత చేపట్టామని తెలిపారు. మూడో దశలో (జూన్ 7--13) బల్క్ వేస్ట్ జనరేటర్లలో వ్యర్థాల నిర్వహణ, తడి--పొడి చెత్త వేరు చేసే విధానాలపై అవగాహన కల్పించగా, నాలుగో దశలో (జూన్ 14--20) గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు అన్ని దశలను సమర్థవంతంగా అమలు చేశామని, ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక నెలపాటు నిర్వహించిన కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రజా ఉద్యమంగా కొనసాగించాలని, "మన నగరం, మన బాధ్యత" అనే భావనతో ప్రతి పౌరుడు పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వామి కావాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తిని ముందుకి కొనసాగించాలని కమిషనర్ ధ్యానచంద్ర కోరారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) కె. చంద్రశేఖర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. నరేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావు, అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ గోపాల నాయక్, ఇతర అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# డిజిటల్ సామర్థ్యాలతో విస్తృత ఉపాధి అవకాశాలు



విజయవాడ పశ్చిమ జూన్ 20 : (వార్తా ప్రభ ప్రతినిధి)విద్యార్థులు కృత్రిమ మేధస్సు మొదలైన డిజిటల్ సామర్థ్యాలతో పాటు ఆధునిక సాంకేతిక రంగాలలో పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన జ్ఞానం, నైపుణ్యాలను పెంచుకోవటం ద్వారా విస్తృతమైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్రతినిధి కె.బి.వి.ఎన్.దశరథ్ అన్నారు. ఐబిఎం స్కిల్ బిల్డ్ కార్యక్రమంలో భాగంగా కెబిఎన్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు అనుభవాత్మక అభ్యాసం లక్ష్యంగా ఏఐ అంశాలపై శిక్షణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న దశరథ్ మాట్లాడుతూ పరిశ్రమల మార్పులో కృత్రిమ మేధస్సుకు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. ఏఐ ఆధారిత ప్రపంచంలో విజయవంతం కావాలంటే విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యం, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. వేగంగా మారుతున్న సాంకేతిక సమాజంలో పోటీగా నిలవాలంటే విద్యార్థులు భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను అలవర్చుకోవాల్సిన అవసరం తప్పనిసరి అన్నారు. కృత్రిమ మేధస్సు ప్రతి రంగాన్నీ ప్రభావితం చేస్తోందని పేర్కొంటూ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ అంశాలను ఉదాహరణపూర్వకంగా వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని ఏఐ భావనలు, అనువర్తనాలపై ప్రాయోగిక అవగాహన పొందాలని విద్యార్థులకు సూచించారు. పరిశ్రమ అవసరాలు మరియు తరగతి గది బోధన మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కంప్యూటర్ సైన్స్ ఒ అప్లికేషన్స్ విభాగాన్ని అభినందించారు. కంప్యూటర్ సైన్స్ ఒ అప్లికేషన్స్ విభాగాధిపతి పి. రవీంద్ర మాట్లాడుతూ ఏఐ మౌలికాంశాలు, మెషిన్ లెర్నింగ్ భావనలు, జనరేటివ్ ఏఐ, కృత్రిమ మేధస్సు యొక్క వాస్తవ జీవిత అనువర్తనాలు, ఏఐ నైతిక అంశాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో కెరీర్ అవకాశాలు తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.

# దుర్గగుడి కొండపై అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రభుత్వానికి సీనియర్ రాజకీయ నాయకులు**
**ఆకుల శ్రీనివాస్ విజ్ఞప్తి**



విజయవాడ పశ్చిమ జూన్ 20: (వార్తా ప్రభ ప్రతినిధి)దుర్గగుడి కొండపై ప్రాంతంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి సీనియర్ రాజకీయ నాయకులు శ్రీనివాస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం దేవస్థానం ఈవో, అధికారులు ఎంతసేపూ దుర్గగుడి కొండ దిగువున అభివృద్ధి ప్రణాళికలు వేయడం సరైనది కాదని విమర్శించారు. దుర్గమ్మ కొండపై భాగాన్ని సమతలంగా చేసి అక్కడ భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడానికి ప్రాధాన్యత నిచ్చేలాగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దుర్గగుడి కొండపై దేవాలయానికి సమానంగా సమతలంగా కొండను చదును చేయడానికి చక్కటి అవకాశం ఉందని, ఆ విధంగా ప్రణాళికలు రూపొందించడం భవిష్యత్తుకు కూడా ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రిపై భక్తులకు అవసరమైన భవన నిర్మాణాలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా కొండ ఉపరితలాన్ని విస్తరించడం అత్యంత ఆవశ్యకమని వివరించారు. దుర్గగుడి అధికారులు ఈ దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతో పవిత్రమైన ఇంద్రకీలాద్రి పర్వతంపై వెలసిన దుర్గమ్మ దేవస్థానాన్ని తిరుపతి, అన్నవరం తరహాలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆయన కోరారు. అలాగే కొండ అంచులను శాస్త్రీయంగా పటిష్టం చేస్తూ, భక్తుల రద్దీని తట్టుకునేలా విశాలమైన స్థలం ఏర్పాటు చేయాలని కోరారు . దుర్గగుడి కొండపై ప్రస్తుతం ఉన్న పాత, ఉపయోగంలో లేని కట్టడాలను తొలగించి, దేవస్థానం లో చక్కటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. దాతల సహకారంతో కొండపై భక్తులకు అవసరమైన కాటేజీల నిర్మాణం, అలాగే దైవ లీలలను విశదీకరిస్తూ చక్కటి కళారూపాలుతో కూడిన పార్కులు వంటివి ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఇదే రీతిలో మల్టీ-లెవల్ లిఫ్ట్ సిస్టమ్ ని అభివృద్ధి చేయాలని,ఘాట్ రోడ్డుపై ఒత్తిడి తగ్గించడానికి కొండ కింద నుండి నేరుగా పైకి వెళ్లేలా భారీ సామర్థ్యం గల లిఫ్టులు లేదా ఎస్కలేటర్ల సంఖ్యను పెంచాలనీ ఆకుల శ్రీనివాస్ సూచించారు. ఇదే రీతిలో ఇంద్రకీలాద్రిని మరింత సుందరంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా పర్యాటక పరంగా, భక్తుల సౌకర్యార్థం కృష్ణా నది ఒడ్డు నుండి కొండపైకి రోప్ వే ఏర్పాటు చేస్తే అది విజయవాడకు కొత్త శోభను ఇస్తుందన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం భక్తజన కోటికి ఎంతో ప్రాముఖ్యమైన దేవాలయం అని ఆయన వివరించారు.

# చిరు వ్యాపారస్తులకు ఇబ్బంది కలగకుండా చూడటమే నా బాధ్యత..... కేశినేని చిన్ని



విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఎంకే బెగ్ ఓల్డ్ పైప్స్ అండ్ మిషనరీ కాంప్లెక్స్ సభ్యులందరూ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ చిన్ని ని గణపతి రావు రోడ్డు లో గల ఆయన క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లాహ్ ఆధ్వర్యంలో కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు.ఎంకే బేగ్ ఓల్డ్ పైప్స్ అండ్ మిషనరీ కాంప్లెక్స్ కట్టక ముందు నుంచే మేము అక్కడ వ్యాపారాలు చేసుకుంటున్నామని ఈ కాంప్లెక్స్ కట్టి దాదాపు 30 సంవత్సరాలు అయిందని అంటే దాదాపు 50, 60 సంవత్సరాల నుంచి మేము అక్కడ వ్యాపారం నిర్వహించుకుంటున్నామని ఈ కాంప్లెక్స్ కట్టినప్పుడు కూడా కాంప్లెక్స్ అయ్యే ఖర్చును కూడా తామే భరాయించామని అలాగే ఇప్పటివరకు అద్దె చెల్లిస్తూ తాము వ్యాపారాలు చేసుకుంటుండగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వాళ్లు షాపుల బహిరంగ వేలానికి నోటీసు జారీ చేశారని ఇది తమకు చాలా ఇబ్బందికరమైన పరిస్థితి అని ఈ బహిరంగ వేలాన్ని ఆప వలసినదిగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని ని కోరారు.సమస్య మొత్తం క్షుణ్ణంగా విన్న ఎంపీ కలెక్టర్ కమిషనర్ తో మాట్లాడి బహిరంగ వేలాన్ని నిలుపుదల చేస్తానని సభ్యులకి హామీ ఇవ్వడం జరిగింది . చిరు వ్యాపారస్తులకు ఎటువంటి సమస్యలు వచ్చిన తను మరియు ఎమ్మెల్యే వారికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది .కాంప్లెక్స్ సభ్యులు అందరూ కేశినేని శివనాథ్ చిన్ని కి ధన్యవాదాలు చెబుతూ మేము ఎల్లప్పుడూ ఎన్డీఏ ప్రభుత్వానికి అండగా ఉంటామని చెప్పారు.

## బాధితుడి కుటుంబానికి ఎల్ ఓ సీ అందజేత



విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను శనివారం ఎన్డీఏ కార్యాలయంలో టీడీపీ మాజీ కార్పొరేటర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ అందజేశారు.. 54 వ డివిజన్, వించిపేట కు చెందిన షేక్ మహమ్మద్ వజీర్ (51) హెర్నియాతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు .. అతనికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 1 లక్ష 67 వేల ఎల్ ఓ సీ ను బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేయడంతో బాధితుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా కు కృతజ్ఞతలు తెలిపారు..

## సాంకేతికతతో బోధనకు మెరుగులు



విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)బోధనా పద్ధతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించినప్పుడు విద్యార్థులకు మరింత మేలు జరుగుతుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్ కంప్యూటర్స్ విభాగ ఆచార్యులు డాక్టర్ యుఎస్ఎన్ రాజు అన్నారు. జేఎన్టీయు కాకినాడ, పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సీఎస్ఈ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నూతన సాంకేతిక అంశాలపై అధ్యాపకులకు ఐదు రోజుల పాటు నిర్వహించిన ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన డాక్టర్ యుఎస్ఎన్ రాజు మాట్లాడుతూ అధ్యాపకులు సాంకేతిక పరిజ్ఞానాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెరగాలన్నారు. భవిష్యత్‌లో బోధన పద్ధతులన్నీ సాంకేతికతనే ముడిపడి ఉంటాయన్నారు. అలాగే పరిశోధనలపైనా దృష్టి పెట్టాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ మాట్లాడుతూ విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు అధ్యాపకులు నింరతరం కృషి చేయాలన్నారు. ఆక్రమంలోనే అధ్యాపకులను సమర్ధవంతంగా ముందుకు సాగేందుకు ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జేఎన్టీయు కాకినాడ కంప్యూటర్స్ విభాగ ఆచార్యులు డాక్టర్ ఎస్ సురేఖ, కళాశాల విభాగాధిపతి డాక్టర్ పీఎస్ శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బెజవాడ కనకదుర్గమ్మ ని దర్శించుకున్న యోగా గురువు బాబా రామ్ దేవ్





విజయవాడ పశ్చిమ జూన్ 20 :వార్తా ప్రభ ప్రతినిధిశనివారం సాయంత్రం యోగా గురు బాబా రామ్ దేవ్ ఇంద్రకీలాద్రి పై కొలువైన శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్నారు.ఇంద్రకీలాద్రి కి విచ్చేసిన యోగా గురు బాబా రామ్ దేవ్ వారిని ఈవో శీనా నాయక్ స్వాగతించారు.శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం వేదపండితులు ఆశీర్వచనం అందించారు. ఆలయం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), ఈవో శీనా నాయక్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.

## నిరాశ చెందకు!



పదే పదే గతాన్ని
తవ్వకోకు నేస్తము
మదిలోని గర్వాన్ని
చూపకు ఏమాత్రము
గమనించు ప్రస్తుతాన్ని
అందుకో విజయాన్ని
జాప్యమెంత జరిగినా
చేరుకో గమ్యాన్ని
ముందుచూపు వీడకు
నిర్లక్ష్యం చేయకు
భవితపై లక్ష్యంతో
సాగిపో తెగువతో
అడ్డంకులు వచ్చినా
ఎదురించుట మానకు
కష్టాలే తెచ్చినా
నిరాశ చెందబోకు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# భూ సేకరణ, పెండింగ్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయండి.

**- 6 లైన్ ల ఫ్లైఓవర్, అండర్ పాస్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి,జూన్ 19 (వార్తాప్రభ):**మియాపూర్ చౌరస్తా నుంచి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు రూ.530 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 6 లేన్ల ఫ్లైఓవర్,అండర్‌పాస్ పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతి,భూసేకరణ స్థితిపై సమీక్ష నిర్వహించి పెండింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఫ్లైఓవర్, అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తయితే మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్, బాచుపల్లి ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని గాంధీ తెలిపారు.ప్రయాణ సమయం, ఇంధన వ్యయం తగ్గడంతో పాటు రహదారి అనుసంధానం మెరుగుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీఎంసీ కమిషనర్ సృజన, జోనల్ కమిషనర్లు, ఇంజినీరింగ్, హెచ్‌ఐసీటీఐ ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

# యోగ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే జీవన విధానం

**- ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్**



**శేరిలింగంపల్లి,జూన్ 20 (వార్తాప్రభ):**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడ సఫారీనగర్‌లోని న్యూ బ్లూమ్ హైస్కూల్‌లో శుక్రవారం యోగా అవగాహన, సాధన కార్యక్రమం నిర్వహించారు.ప్రముఖ యోగా గురువు వి.రామారావు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధనలను నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ యోగా సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే జీవన విధానమని అన్నారు.ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రధాన అంశం 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అని తెలిపారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు.యోగాసాధనతో పాటు సమతుల ఆహారం, తగిన విశ్రాంతి, శారీరక చలనం కూడా అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కిరణ్, యోగా ట్రైనర్ లక్ష్మి, గంగల గణేష్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మైసిగండీలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే కశిరెడ్డి .



**ఎల్బీనగర్/వార్తప్రభ (జూన్ 20):** కడ్తాల్ మండలం,మైసిగండీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహాలను మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ఘనంగా ప్రారంభించి, లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల హామీలను రేవంత్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని, ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం బలంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు భారీగా పాల్గొన్నారు.

# అమ్మో ప్రైవేట్ స్కూల్!!




అమ్మో ప్రైవేట్ స్కూల్
పేరు వింటే గుండె దడ,
ఫీజుల భారంతో తల్లిదండ్రుల
జీవితం గడగడ.
డొనేషన్ పేరుతో దోపిడీ, అప్పుల
పాలే బ్రతుకు,
పిల్లల భవిష్యత్తు కోసం కష్టాల
బాట నడక.
పుస్తకాల ధరలు చూసి జేబులు
ఖాళీ అవుతాయి,
ప్రతి ఏడాది కొత్తవే అంటూ
నియమాలు చెబుతాయి.
యూనిఫాం, షూలు, టైలు వేలల్లో
కొనాలంటారు,
వేరే చోట కొంటే మాత్రం
ఒప్పుకోమంటారు.
బస్ ఫీజు, ట్యూషన్ ఫీజు,
ప్రతి దానికి వసూలు,
చదువు పేరుతో సాగుతోంది
డబ్బుల దండగలు.
కడుపు కట్టుకుని పిల్లల
కోసం తల్లిదండ్రుల త్యాగం,
అయినా పెరుగుతూనే
ఉంది ఖర్చుల యుద్ధరంగం.
ప్రభుత్వమా మేలుకో,
ఈ భారాన్ని తగ్గించు,
పేద, మధ్యతరగతి కుటుంబాలకు
న్యాయం చేయించు.

**గడ్డం సంతోష్ రాజ్**
9849555485, గోదావరిఖని

# ఒక క్లిక్‌తో యూరియా బుకింగ్!!

**● క్యూలకు చెక్... యాప్‌కు గ్రీన్ సిగ్నల్ ● యూరియా బుకింగ్ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్, కలెక్టర్ ● రైతులకు పారదర్శక సేవలందించడమే లక్ష్యం అని ప్రకటన**





**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)**పెద్దపల్లి జిల్లా రైతులకు సకాలంలో ఎరువుల సరఫరా అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టిన మొబైల్ ఫెర్టిలైజర్ (యూరియా) బుకింగ్ యాప్‌ను శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణరావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని యాప్‌ను అధికారికంగా ప్రారంభించారు. రైతులు ఇకపై యూరియా కోసం ఇబ్బందులు పడకుండా తమ మొబైల్ ఫోన్ల ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా లభించనుంది. వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో ఇది కీలక ముందడుగుగా అధికారులు పేర్కొన్నారు. యాప్ ద్వారా ఎరువుల లభ్యత, బుకింగ్ వివరాలు, పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండటంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణరావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయానికి అవసరమైన ప్రతి సేవను డిజిటల్ విధానంలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకొని ఎరువుల కోసం పడే ఇబ్బందులను తగ్గించుకోవాలని సూచించారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా వెల్లడించారు.

# రామగుండంలో వీహెచ్‌ఆర్ మార్క్ మానవత్వం!!

**● కన్నీటి ఇంటికి బియ్యం, రేషన్ సరుకులతో కొండంత భరోసా ● శోకంలో ఉన్న గుండెకు ధైర్యం నింపిన లీడర్ ● రాజకీయం కాదు, ఇది రిలేషన్ అని చాటి చెప్పిన విహెచ్‌ఆర్ టీం**



**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగరంలోని 23వ డివిజన్ ప్రగతి నగర్‌లో నివసిస్తున్న బద్రి లక్ష్మి, తన తల్లిని కోల్పోయి శోకసంద్రంలో మునిగిపోయిన వార్త విన్న వెంటనే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి గుండె కదిలింది. వీహెచ్‌ఆర్ టీం అందించిన సమాచారంతో ఒక్క నిమిషం ఆలస్యం చేయకుండా స్పందించిన హరీష్ రెడ్డి నెల రోజులకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులతో బాధితురాలి ఇంటికి చేరుకుని ఆర్థిక చేయూత అందించారు. ఫోన్‌లో ఆమెతో మాట్లాడుతూ కన్నీళ్లు తుడిచిన ఆయన కష్టకాలంలో వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఎప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరం ఏదొచ్చినా ఒక్క ఫోన్ కాల్ చాలు అంటూ ధైర్యం నింపిన ఆయన మాటలు బద్రి లక్ష్మికి కొత్త ఆశను రేపాయి. ఈ సేవా కార్యక్రమంలో బొబ్బిలి సతీష్, కంకల దేవేందర్, బూరుగు వంశీకృష్ణ, కదర్ల శ్రీధర్, శ్రీకర్, వినయ్, మనోజ్, అజయ్, నిజాం పాల్గొని సరుకుల పంపిణీ చేశారు. రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఆదుకునే హరీష్ రెడ్డి సేవా భావానికి స్థానికులు సలామ్ కొట్టారు. మనిషి మనిషికి తోడు నిలవడమే అసలైన రాజకీయం అని ఆయన మరోసారి రుజువు చేశారంటూ ప్రగతి నగర్ వాసులు ఎమోషనల్ అయ్యారు. సోషల్ మీడియాలో కూడా వీహెచ్‌ఆర్ టీం సేవలపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఒంటరి మహిళకు అండగా నిలిచిన ఈ చర్య ఇప్పుడు రామగుండం టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.

# వివాదాల పరిష్కారానికి దివ్యౌషధం!!

**● గోదావరిఖనిలో ఘనంగా లోక్ అదాలత్ ● పెండింగ్ కేసుల పరిష్కారంలో భాగస్వాములైన న్యాయవాదులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లు ● పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్, మున్సిఫ్ మేజిస్ట్రేట్లు, ఏసీపీలు**




**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)**న్యాయం కోసం ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే పనిలేకుండా, ఇరువర్గాల అంగీకారంతో సత్వర న్యాయాన్ని అందించే అద్భుత వేదికగా లోక్ అదాలత్ నిలిచింది. గోదావరిఖనిలో జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకొని శనివారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వివిధ కోర్టులలో ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్, మున్సిఫ్ మేజిస్ట్రేట్లు నల్లాల వెంకట సచిన్ రెడ్డి, రామగిరి స్వాతికలు ప్రత్యేకంగా మాట్లాడారు. లోక్ అదాలత్ ద్వారా ఎలాంటి మనస్పర్థలు లేకుండా, అత్యంత వేగంగా సత్వర న్యాయం సాధ్యపడుతుందని వారు ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టం చేశారు. ఈ మహత్తర కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నహేదా ఫర్వీన్, లోక్ అదాలత్ సభ్యులు నడిపల్లి కిషన్ రావు, కుడిది వెంకటేష్, రాజ్యలక్ష్మి, తిలక్, గుజ్జేటి సత్యనారాయణ తదితరులు చురుగ్గా పాల్గొన్నారు. వీరితో పాటు బోడ సమ్మయ్య, గోదావరిఖని, పెద్దపల్లి ఏసీపీలు ముడత రమేష్, గజ్జి కృష్ణలు కూడా హాజరై కార్యక్రమ విజయవంతానికి తోడ్పడ్డారు. వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లు, సీనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని పెండింగ్ కేసుల పరిష్కారానికి తమ వంతు కృషి చేశారు. రాజీ మార్గమే రాజమార్గమని నిరూపిస్తూ, ఎన్నో వివాదాలు ఈ వేదికపై సామరస్యపూర్వకంగా ముగిసిపోవడం విశేషం. కోర్టు ఖర్చులు, సమయం వృథా కాకుండా చూసుకోవడానికి ఇదొక చక్కటి అవకాశమని అధికారులు కొనియాడారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రశాంత జీవితాన్ని గడపాలని న్యాయమూర్తులు పిలుపునిచ్చారు. చట్టపరమైన చిక్కుల నుండి సామాన్యుడికి ఉపశమనం కలిగించేలా సాగిన ఈ లోక్ అదాలత్ ఎంతో మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని చెప్పవచ్చు. విద్వేషాలను విడనాడి, స్నేహపూర్వక వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇటువంటి వేదికలు ఎంతో అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ విధంగా గోదావరిఖనిలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమం ప్రజల ఆదరణతో, అధికారుల సమన్వయంతో అత్యంత విజయవంతంగా ముగిసింది.

# శిల్పారామం లో ఆకట్టుకున్న కర్ణాటక గాత్ర కచేరి, కూచిపూడి నృత్య ప్రదర్శనలు





**శేరిలింగంపల్లి, జూన్ 20 (వార్తాప్రభ):** మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం జరిగిన కర్ణాటక గాత్ర కచేరి,కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అమెరికాలోని టెక్సాస్ నుంచి విచ్చేసిన కుమారి శిరీష కోటంరాజు కర్ణాటక సంగీత కచేరి నిర్వహించి అన్నమాచార్య సంకీర్తనలు, త్యాగరాజ కృతులు, రామదాసు కీర్తనలను ఆలపించి సంగీతాభిమానుల ప్రశంసలు అందుకున్నారు.అనంతరం అమృతా సింగ్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలతో అలరించింది. మూషిక వాహన, బ్రహ్మాంజలి, వసంత స్వరజతి, బృందావన నిలయ, ధనశ్రీ తిల్లాన, వచ్చెను అలిమేలు మంగ,అంబాష్టకం, కొలువైతివారంగా సాయి ,కుంతలారావళి తిల్లాన తదితర నృత్యాంశాలను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందింది.ఈ ప్రదర్శనల్లో సాహితి, మోహన, సాత్విక, పర్ణిక, సింధు, రవిక, అమూల్య, షనాయా, గగన తదితర కళాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన కళాభిమానులు కళాకారులను అభినందించారు.

# కామారెడ్డిలో నాగవల్లి ఎక్స్‌ప్రెస్‌లో భారీ గంజాయి పట్టివేత

**కామారెడ్డి జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ శాఖ టాస్క్ ఫోర్స్ అధికారులు శనివారం నమ్మదగిన సమాచారం మేరకు సంబల్పూర్ నుండి నాందేడ్ వెళ్లే నాగవల్లి ఎక్స్‌ప్రెస్ రైలులో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెండు బ్యాగుల్లో దాచి ఉంచిన సుమారు 10 లక్షల విలువైన 50 కిలోల ఎండు గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**వార్తా ప్రభ**

# హైదరాబాద్

# పెద్దపల్లి-జూలపల్లి డబుల్ రోడ్డు నాణ్యతపై స్వతంత్ర విచారణ జరపాలి..

**- జూలపల్లి మండల అభివృద్ధి సాధన సమితి**



**పెద్దపల్లి, జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెద్దపల్లి జిల్లా కేంద్రం నుండి జూలపల్లి మండల కేంద్రం వరకు ఇటీవల నిర్మించిన డబుల్ రోడ్డు పనుల నాణ్యతపై ప్రజలలో వ్యక్తమవుతున్న సందేహాలను నివృత్తి చేయడానికి స్వతంత్ర సాంకేతిక విచారణ నిర్వహించాలని జూలపల్లి మండల అభివృద్ధి సాధన సమితి అధ్యక్షుడు మారం తిరుపతియాదవ్ డిమాండ్ చేసారు.ముఖ్యంగా వెంకట్రావుపల్లి, కాచాపూర్, వాడకాపూర్ మరియు జూలపల్లి ప్రాంతాలలో నిర్మాణ పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్, రోడ్లు ఒ భవనాల శాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించినట్లు సమితి అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ తెలిపారు.ఈ వినతిపత్రాలపై 30 రోజులలోగా తగిన చర్యలు తీసుకోకపోతే, సమాచార హక్కు చట్టం--2005 మరియు సంబంధిత శాఖల ఫిర్యాదు పరిష్కార విధానాల ప్రకారం ఉన్నతాధికారులను, విజిలెన్స్ సంస్థలను మరియు అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి వస్తుందని వినమ్రంగా తెలియజేస్తున్నామని,ప్రజా ధనంతో నిర్మించిన రహదారులలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని, అవసరమైతే ఎన్.ఏ.బి.ఎల్. గుర్తింపు పొందిన ప్రయోగశాలల ద్వారా నమూనాలను పరీక్షించాలని వారు కోరారు.ప్రజలందరూ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలని సమితి పిలుపునిచ్చింది.ఇట్టి రోడ్డును స్టేట్ హైవే సాధించేవరకు విశ్రమించమని ఎన్ని సంవత్సరాలు అయినా స్టేట్ హైవే కోసం పోరాడతానని జూలపల్లి మండల అభివృద్ధి సాధన సమితి అధ్యక్షులు మారం తిరుపతియాదవ్ తెలిపారు.

# అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేటట్టు చర్యలు తీసుకోండి

**-ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నారాయణ్ అమిత్**



**శేరిలింగంపల్లి,జూన్ 20 (వార్తాప్రభ):**ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓలు) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని అడ్డగుట్టలో జరిగిన ఈ కార్యక్రమానికి జోనల్ కమిషనర్, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నారాయణ్ అమిత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఓటరు ధ్రువీకరణ ప్రక్రియలో ఖచ్చితత్వం పాటించడంతో పాటు ఎన్నికల జాబితాల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని బీఎల్ఓలకు సూచించారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలనలు చేపట్టాలని ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించడంలో బీఎల్ఓల పాత్ర కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉప కమిషనర్, ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నాగమౌళికి నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,స్థానికంగా ప్రజాసేవలో విశిష్ట గుర్తింపు పొందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు ఉబ్బనపల్లి నాగమౌళి దశదిన కర్మ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగమౌళి రాజకీయ జీవితంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేసిన సేవలను కొనియాడారు. పార్టీ భేదాలు ఉన్నప్పటికీ ప్రజాహితం కోసం పనిచేసే నాయకులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు.నాగమౌళి ప్రజలతో సత్సంబంధాలు కలిగి, గ్రామాభివృద్ధికి కృషి చేసిన నాయకుడిగా గుర్తుండిపోతారని అన్నారు. కుమారుడు మణికంఠకు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు భూక్య దస్రు,కోమారిహనుమంతరావు జక్కుల రాములు బొడ్డు కేశవరావు. ఉబ్బనపల్లి కాశయ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, అభిమానులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నాగారం డివిజన్ పరిధిలోని రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని

## డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డికి వినతి పత్రం అందజేత.

నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి.



**కీసర, నాగారం, జూన్ 20:(వార్తా ప్రభ)**నాగారం డివిజన్ పరిధిలోని శ్రీరామనగర్ కాలనీ మరియు చండీశ్వర నగర్ కాలనీలలో ఉన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ వాసులు గట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంగహరి బాబు, రాంపల్లి మాజీ ఉపసర్పంచ్ పరిగే మహిపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, మాజీ వార్డ్ సభ్యులు చిరశేఖర్, చండీశ్వర్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఆశిష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కాలనీ వాసులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూదాన భూములను కబ్జాలకు గురి కాకుండా అరికట్టండి,

## నిజమైన పేదలకు పంపిణీ చేయాలని కోరారు.

సర్వోదయ మండల్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్.



**జవహర్ నగర్, జూన్ 20: (వార్తా ప్రభ)**తెలంగాణ రాష్ట్రంలోని భూదాన భూములను కబ్జాలకు గురి కాకుండా అరికట్టండని సర్వోదయ మండల్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ దళిత భవన్లో శనివారం దయానంద్ అధ్యక్షతన సర్వోదయ మండలి మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సర్వోదయ మండల్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్, కార్యదర్శి వై. గిరి ప్రసాదులు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 1.79 వేల ఎకరాల భూదాన భూములు ఉన్న వాటిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని అట్టి భూదాన భూములను నిజమైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. భూదాన భూములను కబ్జా కోర్ల చెర నుండి కాపాడి కబ్జాదారుల భరతం పట్టడంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి తేటతెల్లమైందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఇన్ని సంవత్సరాలైనా గాంధీభవన్లో భూదాన్ బోర్డు పెట్టుకొని భూదాన్ భూముల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి తగదన్నారు. ఈ భూముల గురించి రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చిన అధికారులు ఆంధ్రప్రదేశ్ భూదాన్ యజ్ఞ బోర్డ్ ను ఖాళీ చేయించడంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని తప్పుబట్టారు. ఇకనైనా ప్రభుత్వం కబ్జాకోరుల భరతం పట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, ఇప్ప కార్యదర్శి షేక్ షావలి, రమేష్, మల్లేష్, సుజాత, అనంతలక్ష్మి, జిల్లాలోని వివిధ మండలాల సర్వోదయ మండల సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పంచాయతీ ఎలక్ట్రికల్ హెల్పర్ మృతి

చంద్రగిరి మండలం పనభాకంలో విషాదం.. ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణకు గ్రామస్తుల డిమాండ్



**చంద్రగిరి, జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చంద్రగిరి మండలం పనభాకం పంచాయతీ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. వీధి దీపాల ఏర్పాటు పనులు నిర్వహిస్తున్న పంచాయతీ ఎలక్ట్రికల్ హెల్పర్ భూషణం (55) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.గ్రామంలో వీధి దీపాలు బిగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకుని పనులు చేపట్టిన భూషణం, గ్రామస్తుల సమక్షంలో మూడు విద్యుత్ స్తంభాలకు విజయవంతంగా వీధి దీపాలను అమర్చారు. అనంతరం నాలుగో స్తంభంపై పని చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ ప్రవహించడంతో ఆయనకు తీవ్ర విద్యుత్ షాక్ తగిలింది. దీంతో స్తంభంపై నుంచి కిందపడిపోయిన భూషణం అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదానికి గల కారణాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేసిన తర్వాతే పనులు ప్రారంభించారా, లేదా పనులు జరుగుతున్న సమయంలో అనుకోకుండా విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడిందా అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించగా, ఘటనపై విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా భవిష్యత్తులో విద్యుత్ నిర్వహణ పనుల సమయంలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.మృతుడు భూషణం కుటుంబానికి తగిన న్యాయం చేయడంతో పాటు, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు అధికారిక విచారణ అనంతరం వెల్లడికానున్నాయి.

### కొల్లు రవీంద్ర కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉదయభాను



**జగ్గయ్యపేట జూన్ 20 (వార్తప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూగర్భ, గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన సందర్భంగా విజయవాడలోని వారి క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మరియు సామినేని ఉదయభాను తనయులు సామినేని ప్రశాంత్ కూడా పాల్గొన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఉదయభాను ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ ఎమ్మెల్యే నిప్పులు!!

● రైతుల నెత్తిన పిడుగు వేశారు ● చివరి గింజ హామీ ఏమైంది? ● కేంద్రం టార్గెట్ దాటితే పంటను ఎవరు కొంటారు? ● నష్టానికి బాధ్యులెవరు?, భరోసా ఎవరు? ● ప్రతి గింజనూ గిట్టుబాటు ధరతో కొనాలి ● కోరుకంటి చందర్



**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్నికల వేళ 'రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం' అంటూ ప్రగల్భాలు పలికి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు పంటల కొనుగోళ్ల బాధ్యత నుండి చేతులెత్తేసి రైతాంగం నెత్తిన పిడుగు వేసిందని రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ అత్యంత ఘాటుగా ధ్వజమెత్తారు. శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకే ధాన్యం, మక్కజొన్న, జొన్నలు, కందులు, పెసర్లు కొనుగోలు చేస్తామంటూ రాష్ట్ర మంత్రులు ప్రకటించడం దారుణమని, ఇది రైతాంగానికి కాంగ్రెస్ చేసిన నమ్మకద్రోహమని మండిపడ్డారు. ఓట్ల కోసం అడ్డగోలు హామీలిచ్చి, అధికారంలోకి రాగానే కేంద్రంపై సాకులు నెడుతూ తప్పించుకోవడం ఈ ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ట అని విమర్శించారు. కేంద్ర టార్గెట్‌కు మించి పండిన పంటను ఏంచేయాలి? అన్నదాతలను ప్రైవేట్ వ్యాపారుల దోపిడీకి బలిచేస్తారా? అని నిలదీసిన ఆయన, రైతులకు నష్టం వాటిల్లితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. రైతు సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్, తక్షణమే మాట మార్చడం ఆపి, పండించిన ప్రతి గింజకూ గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేసేలా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన ఉధృత పోరాటాలు తప్పవని చందర్ తీవ్రంగా హెచ్చరించారు.

# ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తా

శాసనసభ్యులు అరికెపూడి గాంధీ





**శేరిలింగంపల్లి,జూన్ 20 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజ్‌లో ప్రజల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్,హైదర్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావుతో కలిసి శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కమ్యూనిటీ హాల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ,డివిజన్‌లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నూతన కమ్యూనిటీ హాల్ ద్వారా స్థానికులకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అనుకూల వేదిక అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టామని, భవిష్యత్తులో కూడా డివిజన్ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం లింగంపల్లి విలేజ్,వెంకట్‌రెడ్డి కాలనీలో పాదయాత్ర నిర్వహించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, మహిళా ప్రతినిధులు, యువకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోలాహలంగా మంత్రి కొల్లు రవీంద్ర పుట్టిన రోజు వేడుకలు

నియోజకవర్గం వ్యాప్తంగా టీడీపీ నేతల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

వందలాది మంది మధ్య అత్యంత సందడిగా వేడుకలు





**మచిలీపట్నం జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేలాది మంది కార్యకర్తలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలు, సేవా కార్యక్రమాల నడుమ రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పుట్టిన రోజు వేడుకలు అంత్యంత వైభవంగా జరిగాయి. మచిలీపట్నం బందలదొడ్డిలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని.. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు తోపుడు బండ్లు, కొత్త బట్టలు పంపిణీ చేశారు. ప్రజల కోసం నిత్యం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఎంత తోడ్పాటు అందించినా తక్కువేనని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ హాసీం బెగ్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. జార్జికారనేషన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూలు పుస్తకాలు, యూనిఫాం అందించారు. రాజుపేట కొత్త మసీదులోని మదర్సాలో మైనార్టీ నాయకులు షేక్ బాజానీ, అమీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. చింతచెట్టు సెంటర్ వద్దనున్న జారీ ఆస్థానంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అన్నదానం కేంద్రాన్ని ప్రారంభించి భోజనం వడ్డించారు. దేశాయిపేట హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, బుక్స్ పంపిణీ చేశారు. 26వ డివిజన్ టీడీపీ కమిటీ సభ్యులు ఎండీ జిలానీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు ప్రారంభించారు. కోనేరు సెంటర్లో మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైనీ ఎడ్యుకేషనల్ సొసైటీలో టీడీపీ నేత ఐపీసీ కరుణకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాల కిట్ పంపిణీ చేశారు. 44వ డివిజన్ ఇంఛార్జి మంచాల రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్నారు. అన్నదానం ప్రారంభించారు. 50వ డివిజన్ ఇంఛార్జి పడమట నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. పేదలకు మందులు పంపిణీ చేశారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎక్సైజ్ ఉద్యోగులు, మైనింగ్ ఉద్యోగుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది. నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు చూపించే ఆదరాభిమానాల ముందు ఎంత కష్టమైనా చిన్నదిగా అనిపిస్తోందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తోంది. వారికి చివరి శ్వాస వరకు సేవలు అందిస్తానని, వారికి ఏ కష్టమూ రాకుండా చూసుకునే బాధ్యత తీసుకుంటానని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంకు చెందిన టీడీపీ సీనియర్ నాయకురాలు కంది శ్యామలాదేవి మనుమడు తేజ ప్రమోద రామచంద్ర ప్రముఖ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన హార్ట్ ఫుల్ నెస్ ప్రీమియర్ లీగ్ లో రన్నర్ అప్ గా నిలవడం అభినందనీయం. ఈ సదర్భంగా ప్రమోద రామచంద్రను సన్మానించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించడమైనది.

# అన్నదాత సుఖీభవ పీయం కిసాన్ నిధుల చెక్ ను అందచేస్తున్న మంత్రి ఆనం

అన్నదాత సుఖభవ--పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమం

రైతులతో ముఖాముఖి నిర్వహించిన మంత్రి ఆనం



**సంగం జూన్ 15(వార్తాప్రభ ప్రతినిధి)** పండుగ వాతావరణంలో 2026--27 మొదటి విడత అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సంగం మండలం కోలగట్ల ఆత్మకూరు మండలం వాసిలి సమీప రహదారిలోని వ్యవసాయ క్షేత్రంలో రైతులతో ఆరుబయట ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రైతుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. కార్యక్రమానికి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి సాగు పరిస్థితులు నీటి వనరులు ఎరువుల అందుబాటు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ నిధులను రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేశారు.పల్నాడు జిల్లా లింగంగుంట్ల కేంద్రం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బటన్ నొక్కి నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 46,85,838 మంది రైతులకు రూ.3,125 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. ఇందులో నెల్లూరు జిల్లాకు చెందిన 1,77,545 మంది రైతులకు రూ.117.16 కోట్లు, అలాగే ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 34,223 మంది రైతులకు రూ.22.84 కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు అధికారులు తెలిపారు. వాసిలి గ్రామంలో జరిగిన కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్థానిక రైతులతో కలిసి వర్చువల్‌గా వీక్షించారు. పశ్చిమ బెంగాల్ నుంచి ప్రధాని నరేంద్ర మోదీ, పల్నాడు జిల్లా నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రసంగాలను రైతులతో కలిసి వీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ఒక్కో రైతుకు రూ.5,000, పీఎం కిసాన్ పథకం కింద రూ.2,000 చొప్పున మొత్తం రూ.7,000 నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. నిధుల విడుదలపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు రెవెన్యూ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయి సిబ్బంది పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో బీఎల్ఓలకు ప్రత్యేక శిక్షణ.



**ఎల్బీనగర్/ వార్తప్రభ(జూన్.20):**సరూర్‌నగర్ సర్కిల్-12 పరిధిలోని కొత్తపేట్ మహిళా భవన్‌లో బూత్ లెవల్ ఆఫీసర్ల (బీఎల్ఓలు) కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, డిప్యూటీ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్, ఇన్‌చార్జి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ బాబూరావు హాజరయ్యారు.ఓటరు జాబితాల నిర్వహణ, వివరాల నవీకరణ, ఎన్నికల విధులలో పాటించాల్సిన నియమాలపై బీఎల్ఓలకు అవగాహన కల్పించారు.ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో బీఎల్ఓల పాత్ర కీలకమని అధికారులు స్పష్టం చేశారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**హైదరాబాద్ : జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కని కలిసి మల్కాజ్‌గిరి నియోజక వర్గంలోని విద్యుత్ సంబంధిత పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల అవసరాలను వివరించిన ఎమ్మెల్యే పలు ప్రాంతాల్లో కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు, సింగిల్ ఫేజ్ కనెక్షన్లను త్రీ ఫేజ్ కనెక్షన్లుగా మార్పిడి చేయడం, అవసరమైన చోట్ల కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి పనులను చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వెంకటాపురం డివిజన్‌లోని యాదమ్మ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన షెడ్యూల్డ్ కులాల ప్రజలకు బల్క్ మీటర్ మంజూరు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య పరిష్కారమైతే ఆ ప్రాంత ప్రజలకు విద్యుత్ సౌకర్యాల విషయంలో ఎంతో ఊరట లభిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే సమర్పించిన వినతిపత్రాలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల మౌలిక వసతుల మెరుగుదల కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

## పట్టుదలతో న్యాయవాదిగా పులివర్తి సుధారెడ్డి






**చంద్రగిరి, జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి న్యాయవాదిగా అధికారికంగా ఎన్రోల్‌మెంట్ పొందారు. విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ బార్ కౌన్సిల్ నుంచి ఆమె ఎన్రోల్‌మెంట్ సర్టిఫికేట్‌ను స్వీకరించారు. ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ లో ఉత్తీర్ణత సాధించిన అనంతరం ఆమె న్యాయవాదిగా నమోదు అయ్యారు.ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ, న్యాయవాదిగా గుర్తింపు పొందడం తన జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నట్లు తెలిపారు. మహిళలు కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలు తదితర రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. లక్ష్య సాధనకు వయస్సు అడ్డంకి కాదని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు.తన తండ్రి చదువుపై చూపిన ప్రోత్సాహం, అత్తగారు ఇచ్చిన స్ఫూర్తి తనను ఈ స్థాయికి తీసుకువచ్చాయని ఆమె గుర్తుచేసుకున్నారు. కుటుంబ బాధ్యతల కారణంగా కొంత ఆలస్యమైనప్పటికీ, భర్త పులివర్తి నాని, కుమారుడు వినీల్ బాబు సహకారంతో న్యాయ విద్యను పూర్తిచేసి లక్ష్యాన్ని చేరుకున్నానని చెప్పారు.సమాజంలో అన్యాయాలను ప్రశ్నించడానికి చట్టపరమైన అవగాహన ఎంతో అవసరమని, న్యాయ పరిజ్ఞానం ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవ చేయగలమని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు.ఎమ్మెల్యే సతీమణిగా బిజీగా ఉంటూనే న్యాయవాదిగా అర్హత సాధించడం పట్ల చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు



**ఇబ్రహీంపట్నం, జూన్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి క్రాంతి హై స్కూల్ లో శనివారం ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎల్ కేజీ విద్యార్థుల తండ్రులకు ఆటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి కరస్పాండెంట్ వెనిగళ్ల మురళీమోహన్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వ్యాయామం చేస్తూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఎలాంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడమే కాకుండా తమ పిల్లల్ని కూడా ఉత్సాహంగా పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని కోరారు. 8వ తరగతి విద్యార్థిని దేవరకొండ దీపిక షుగర్, బీపీ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్ ప్రకియ వేగవంతం చేయాండి - ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** ఎస్ఆర్ ప్రక్రియ వేగం వంతం చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక 3వ వార్డులోని రాజేంద్రనగర్‌లో సర్ ప్రకియలో భాగంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తన కుటుంబ సభ్యుల వివారలను ఎన్యుమరేషన్ ఫామ్స్ ద్వార సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ సర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటర్ జాబితా సంపూర్ణంగా ఉండాలంటే ప్రతి కుటుంబం బాధ్యతగా ఫామ్స్ పూర్తి చేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ గొప్పదని, అందుకే జాబితా సవరణ ప్రక్రియకు అందరూ సహకరించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అడుసుమిల్లి శ్రీనివాసరావు, నందివాడ క్లస్టర్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేశ్వరావు, 63,64 బూత్‌ల బిఎల్వోలు మధురిమ, వరప్రసాద్ తదితరులు, పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా డే ని విజయవంతం చేయండి - ఎంపీడీవో పిలుపు



**కంచికచర్ల,జూన్ 20 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ యోగ డే సందర్భం గా ఆదివారం ఉదయం 6 గంటలకు నుంచి 8 గంటల వరకు స్థానిక మార్కెట్ యార్డ్ నందు జరిగే యోగా కార్యక్రమం నందు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కంచికచర్ల ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఒక పత్రికా ప్రకటన ద్వారా శనివారం మీడియాకు తెలియజేయడం జరిగినది.

## యోగా డేని విజయవంతం చేయండి

### - ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,జూన్ 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ప్రభుత్వ హైస్కూల్ లు, గురుకుల పాఠశాలలలో ఇంటర్నేషనల్ యోగ డే కార్యక్రమాన్ని ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక నిపుణుల ద్వారా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన చెప్పారు. డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్,ఈవో హరికృష్ణ కుమార్, హెచ్ఎం రంగా శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## కాకాని లక్ష్మీ కి నివాళులర్పించిన ఎమ్మెల్యే





**పెనుగంచిప్రోలు,జూన్ 20 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు ఈనాడు విలేఖరి కాకాని వెంకటేశ్వరరావు మాతృమూర్తి, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ కాకాని లక్ష్మీ మరణించారన్న విషయాన్ని తెలుసుకుని, ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాళులు అర్పించారు. పాత్రికేయ మిత్రుడు కాకాని వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఏం.ఎల్. ఏ.తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మైలవరం తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా 'రెవిన్యూ డే'

- విశ్రాంత గ్రామ రెవిన్యూ అధికారులకు సన్మానం



**మైలవరంజూన్ 20 (వార్తాప్రభ) :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అబ్దుల్ దరియ ఆధ్వర్యంలో శనివారం 'రెవిన్యూ డే' వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన రెవిన్యూ డే కార్యక్రమంలో తహశీల్దార్ అబ్దుల్ దరియ కార్యాలయంలో భద్రపరచబడిన పాత రెవిన్యూ రికార్డులైన ఆర్.ఎస్.ఆర్ (RSR), ఎఫ్.ఎల్.ఆర్ (FLR), అడంగల్స్ తదితర ముఖ్య రికార్డులను ప్రదర్శించి వాటి ప్రాధాన్యత గురించి వివరించారు.రెవిన్యూ శాఖ నిర్వహణ, భూ రికార్డుల సంరక్షణ, ప్రజలకు అందించే సేవల మెరుగుదల, సర్వే మరియు భూ సంబంధిత అంశాలతో పాటు రెవిన్యూ శాఖకు సంబంధించి న పలు ముఖ్య విషయాలపై సమగ్ర చర్చ నిర్వహించారు.అనంతరం రెవిన్యూ శాఖలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన గ్రామ రెవిన్యూ అధికారులను తహశీల్దార్ అబ్దుల్ దరియ కార్యాలయ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు.వారి సేవలను కొనియాడుతూ తహశీల్దారు శాలువాలు కప్పి సత్కరించారు.సన్మానితులలో వజ్రాల నరసారెడ్డి, బుద్ధిరాజు చంద్రశేఖర భాను, బుద్ధిరాజు రాజేశ్వరరావు, అద్దంకి సువర్ణరాజు, చామల శ్రీనివాసరెడ్డి ఉన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, సర్వే సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మైలవరం లో పాలిథిన్ కవర్ల నిషేధం ఎక్కడ...?

- యథేచ్ఛగా నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలు
- పేపర్లకే పరిమితమైన అధికారుల ఆదేశాలు
- సఫలీకృతం కానీ ప్లాస్టిక్ నిషేధంపై ర్యాలీలు
- మసకబారుతున్న స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు
- రైతుబజారు లోనూ నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు.





**మైలవరం,జూన్ 20 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలో ప్లాస్టిక్ విక్రయాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి.ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపి వేయాలని లేని పక్షం లో చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామ పంచాయితీ అధికారులు వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్నవారికి నోటీసులు జారీ చేస్తూనే ఉన్నారు.అంతే కాకుండా స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధం పై గ్రామాలలో అధికారులు పెద్ద ఎత్తున బేనర్లు వేసి ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. అయినా నిషేధిత ప్లాస్టిక్ వాడకం ఆగటం లేదు. ఏ ఒక్కరూ అధికారుల ఆదేశాలు ఖాతరు చేయడంలేదు. అధికారులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో ప్లాస్టిక్ వాడుకం రోజురోజుకు పెరిగిపోతుంది.ఇలాగే కొనసాగితే పర్యావంణాని కి పెద్ద ఎత్తున ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు.పువ్వులు అమ్మే వారు మొదలు,మాంసం దుకాణాలలో,చిల్లర దుకాణా లలో, హటరీటళ్లలో, కూరగాయలు అమ్మే దుకాణాలు, పండ్ల దుకాణాలలో, బేకరీలలో, కర్రీ పాయింట్లలో,టిఫిన్ బండి,టీ స్టాళ్ళలో ఇలా ఎవరికి వారు ప్లాస్టిక్ కవర్లను విచ్చల విడిగా వాడుతున్నారు. ఇవే కాకుండా డిస్పోజబుల్ గ్లాసులు, స్ట్రాలు, కప్పు ఇలా చాలా రకాలుగా నిషేధిత ప్లాస్టిక్ ను వాడుతున్నారు.అయిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయితీ అధికారులు గతంలో జారీ చేసిన నోటీసులను వ్యాపారస్తులు చెత్త బుట్టలకు పరిమితం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర, స్వచ్ఛపథం కార్యక్రమాలు జిల్లా ఉన్నతాధికారుల కంటి తుడుపుగా మిగిలాయి. దీంతో గ్రామాలలో చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాలు ఒక్కొక్కటిగా మసకబారుతున్నాయి.ముఖ్యంగా మైలవరం పట్టణం లో ప్లాస్టిక్ వాడకం బాగా పెరిగిపోయింది. వ్యాపారస్తులు నాసిరకం ప్లాస్టిక్ కవర్లు తెచ్చి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం అడటమే కాకుండా పర్యావరణానికి పెనుముప్పుగా కారణమవుతు న్నారు.పట్టణంలోని రైతు బజార్లోనూ నాసిరకం ప్లాస్టిక్ కవర్ల వాడకం ఎక్కువయ్యింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో ప్లాస్టిక్ నిషేధానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రకృతి స్ఫూర్తితో నూతన శోభ.. 'నువా' నేచురల్

## -డైమండ్ కలెక్షన్‌ను ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ & డైమండ్స్



**అమలాపురం,జూన్ 20 (వార్తాప్రభ) :** ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయ ఆభరణాల బ్రాండ్‌గా పేరుగాంచిన మలబార్ గోల్డ్ & డైమండ్స్, ప్రకృతి అందాలను ఆధునిక ఆభరణాల రూపంలో ప్రతిబింబించే సరికొత్త నేచురల్ డైమండ్ కలెక్షన్ 'నువా' ను అమలాపురం బ్రాంచ్ నందు శుక్రవారం తమ వినియోగదారుల చే ఘనంగా ఆవిష్కరించారు . ప్రకృతి లోని అపురూపమైన ఆకృతులు, సున్నితమైన నిర్మాణాలు, సహజమైన రంగుల సమ్మేళనం మరియు నిత్యజీవితంలో మన దృష్టికి అందని సూక్ష్మ సౌందర్యాన్ని ఆధారంగా చేసుకుని ఈ ప్రత్యేక కలెక్షన్‌ను రూపొందించినట్లు సంస్థ వెల్లడించింది. ఆధునిక మహిళల అభిరుచులు, సౌందర్య భావన, విలాసవంతమైన జీవనశైలిని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 'నువా' కలెక్షన్‌లో ప్రతి ఆభరణం ప్రత్యేక కళాఖండంగా నిలుస్తోంది. ప్రకృతిలో కనిపించే గీతలు, ఆకుల ఆకృతులు, తేనెగూడు నిర్మాణాలు, పూల రేకులు, భూమి సహజంగా రూపొందించిన డిజైన్‌లు, జీవ వైవిధ్యంలోని సున్నితమైన ఆకృతులను అత్యంత నైపుణ్యంతో ఆభరణాల రూపంలో ఆవిష్కరించారు. ఈ కలెక్షన్‌లో 18 క్యారెట్ మరియు 14 క్యారెట్ బంగారాన్ని అత్యుత్తమ నాణ్యత గల నేచురల్ డైమండ్స్‌తో సమన్వయం చేయడంతో పాటు రంగురంగుల విలువైన రత్నాలు, సిరామిక్ కలర్ ఎనామెలింగ్, బహువర్ణ రోడియం ఫినిషింగ్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించారు. దీంతో ప్రతి ఆభరణం ప్రత్యేక ఆకర్షణను సంతరించుకుని, సంప్రదాయానికి ఆధునికతను జోడించిన అద్భుతమైన రూపాన్ని సంతరించుకుంది. పెళ్లిళ్లు, నిశ్చితార్థాలు, కుటుంబ వేడుకలు, పండుగలు, ఇతర శుభకార్యాలు, కార్యక్రమాలు, ప్రత్యేక వేడుకలు మాత్రమే కాకుండా రోజువారీ వినియోగానికి కూడా ఈ కలెక్షన్‌లోని ఆభరణాలు ఎంతో అనువుగా ఉండేలా రూపకల్పన చేశారు. సున్నితమైన డిజైన్‌లు, తేలికైన బరువు, ఆకర్షణీయమైన ముగింపు, శాశ్వత అందం ఈ కలెక్షన్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తున్నాయి. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ మాట్లాడుతూ, "ప్రకృతి నిశ్శబ్దంగా సృష్టించే అద్భుత ఆకృతులు, నిర్మాణాలు, సమతుల్యత మరియు సౌందర్యాన్ని ఆభరణాల రూపంలో ఆవిష్కరించాలనే ఆలోచనతో 'నువా' కలెక్షన్‌ను రూపొందించాము. ఆధునిక మహిళల అభిరుచులకు అనుగుణంగా ప్రతి ఆభరణాన్ని రూపొందించాం. నేచురల్ డైమండ్స్ అందాన్ని అత్యుత్తమ హస్తకళతో మేళవించి, తరతరాల పాటు విలువను నిలుపుకునే కలెక్షన్‌ను అందించడం మా లక్ష్యం" అని తెలిపారు. ఈ కలెక్షన్‌కు ప్రముఖ బాలీవుడ్ నటి కరీనా కపూర్ ఖాన్ బ్రాండ్ అంబాసిడర్‌గా కొనసాగుతున్నారు. ఆమె సహజమైన సొగసు, ఆత్మవిశ్వాసం, ఆధునిక వ్యక్తిత్వం మరియు కాలాతీత ఆకర్షణ 'నువా' కలెక్షన్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని సంస్థ పేర్కొంది. ప్రకృతిలోని సమతుల్యత, సామరస్యం, సున్నితమైన అందాలను ఆధునిక డిజైన్‌లతో మేళవిస్తూ రూపొందించిన 'నువా' కలెక్షన్, విలాసవంతమైన నేచురల్ డైమండ్ ఆభరణాలను కోరుకునే మహిళలకు ఉత్తమ ఎంపికగా నిలుస్తుందని మలబార్ గోల్డ్ & డైమండ్స్ తెలిపింది. అత్యున్నత నాణ్యత, విశ్వసనీయత, వినూత్న డిజైన్‌లు, ప్రపంచ స్థాయి హస్తకళతో రూపొందిన ఈ ప్రత్యేక కలెక్షన్ ప్రస్తుతం మలబార్ గోల్డ్ & డైమండ్స్ షోరూమ్‌లలో అందుబాటులో ఉందని, వినియోగదారులు వచ్చి ఈ అపూర్వ కలెక్షన్‌ను ప్రత్యక్షంగా వీక్షించి తమకు నచ్చిన ఆభరణాలను ఎంపిక చేసుకోవచ్చని స్టోర్ డైరెక్టర్ శ్రీ అభిన్ పి పి తెలిపారు

## అరుగొలనులో ఘనంగా అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమం

- అర్హులైన ప్రతి రైతుకు రూ.7 వేల ఆర్థిక సాయం
- అన్నదాత సుఖీభవ కింద రూ.5 వేలు, పీఎం కిసాన్ కింద రూ.2 వేలు జమ
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వక్తల వెల్లడి
- ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం
- వ్యవసాయంలో డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సాహం





**హనుమాన్ జంక్షన్,జూన్ 20 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం అరుగొలను గ్రామంలో శనివారం అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ తొలి విడత నిధుల విడుదల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గన్నవరం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మెన్ గూడవల్లి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఆర్థిక సహాయంపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ కింద రూ.5,000, పీఎం కిసాన్ కింద రూ.2,000 కలిపి మొత్తం రూ.7,000 నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వారు వివరించారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమయ్యే విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వ్యవసాయ రంగంలో డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీలు, ఫార్మ్ వర్క్ యాప్ ద్వారా ఎరువుల సమర్థ పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి షేక్ షాహిద్ బాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సునీల్, రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, ఎన్ఎస్‌పి లెఫ్ట్ మెయిన్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు చింతల అప్పారావు, బాపులపాడు మండల తెలుగు రైతు అధ్యక్షులు తుమ్మల బ్రహ్మజీ, ఆరుగొలను పీఏసీఎస్ చైర్మన్ బేతా సుజాత, ఆరుగొలను గ్రామ టిడిపి అధ్యక్షులు బేతా శేషు, తేలప్రోలు పీఏసీఎస్ చైర్మన్ ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, గన్నవరం ఏఎంసీ వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, కొండేటి చంద్రశేఖర్, కొల్లూరు చంద్రకాంత్, వేగే కృష్ణారావు, పుసులూరు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైతును వంచించడమేనా కూటమి పాలనా - వైసిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగిరెడ్డి



**గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** ప్రజలను, రైతులను వంచన చెయ్యటమేనా కూటమి పాలనా అని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవిఎస్ నాగిరెడ్డి ఏద్దావ చేశారు. శనివారం అయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ జీవ కోటి మొత్తానికి ఆహారాన్నందించే భూమాత బిడ్డ రైతును కూడా వంచించటమేనా కూటమి పాలనా అన్నారు. జగన్‌మోహనరెడ్డి అందించిన ప్రతి పథకాన్ని మరింత పెంచి అందిస్తాము అని హామీ ఇచ్చి అధికారం లోనికి వచ్చి ఆచరణలో చేస్తున్నది ఏమిటిన్నారు. సంవత్సరానికి 12,500 రూ చొప్పున రెండవ సంవత్సరం నుండి 4 సంవత్సరాలు ఒకొక రైతు కు రూ.50,000 రైతు భరోసా పథకం ద్వారా అందిస్తానని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి అధికారం లోనికి వచ్చిన తరువాత రూ.12,500ను 13,400కి పెంచి 4 సంవత్సరాల హామీని మొదటి సంవత్సరం నుండే అమలు చేసి 53.58 లక్షల మంది రైతులకు సంవత్సరానికి 67,500 రూ చొప్పున 5 సంవత్సరాలలో 34,288 కోట్లు, కవులు రైతులకు మొత్తం 13,500 రూ రాష్ట్ర ప్రభుత్వం నుండే అందించిన పాలన జగన్‌మోహనరెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ రైతు భరోసా పేరు మర్చి అన్నదాతా సుఖీభవ పథకం హామీ కేంద్రంతో సంబంధం లేకుండా సంవత్సరానికి రైతుకు రూ 20,000 చొప్పున 5 సంవత్సరాలలో లక్ష రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి మొదటి సంవత్సరం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేశారన్నారు. ఈ 5 సంవత్సరాలపాలన లోపు ప్రతి రైతుకు ఇచ్చిన హామీ ప్రకారం లక్ష రూపాయలు అందిస్తారా అని అనుమానం వక్యం చేశారు.రెండవ సంవత్సరం 2025-26లో 53.58 లక్షల మంది రైతుల సంఖ్యను, కొంతమంది రైతులను, కవులు రైతులను తొలగించి, 46,85,838 మందికి పియం కిసాన్‌తో కలిపి 20,000 రూ ఇచ్చాము అని ప్రకటిస్తున్నారు. కానీ పియంకిసాన్ తో కలిపి రూ. 20,000 అందింది 41.22 లక్షల మందికి మాత్రమేన్నారు. ఈ సంవత్సరం మొదటి విడత 46,85,838 మందికి, రాష్ట్రం 5 వేలు, కేంద్రం 2 వేలు కలిపి 7 వేలు చొప్పున రాష్ట్ర వాటా 2342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటా 782.55 కోట్లు మొత్తం 3125.47 కోట్లు విడుదల చేస్తున్నామని ప్రకటనలు ఇచ్చారు. ఇక్కడ కూడా మోస మేనా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 2342.92 కోట్లు 5000= 46,85,584 మంది రైతులు. కేంద్ర ప్రభుత్వ వాటా 782.55కోట్లు 2000 =39, 12,750 మంది రైతులు మాత్రమేన్నారు. పియం కిసాన్ పథకానికి అన్నదాతా సుఖీభవ పథకానికి సంబంధం లేదు అనే విషయం ఇక్కడ అర్థం అవుతున్నదన్నారు. కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో వాస్తవంగా పెద్ద ఎత్తున రైతులకు జరుగుతున్న అన్యాయం పై ద్రుష్టి పెట్టక పోతే రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోతానట్లు తెలిపారు.

## కోడూరు లో ఘనంగా యువనేత మండలి వెంకట్రామ్ జన్మదిన వేడుకలు



**కోడూరు,జూన్ 20 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ యువ నాయకులు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ జన్మదిన వేడుకలను కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో కోడూరు ప్రధాన సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును జనసేన పార్టీ నేతలు కట్ చేసి మండలి వెంకట్రామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారీ బాణాసంచా కాల్చారు. మండల పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, కోడూరు, లింగారెడ్డి పాలెం పి ఎస్ ఎస్ చైర్ పర్సన్ లు పూత బోయిన కరుణ్ కుమార్, కోట సుబ్బారావు, బచ్చు వెంకటేష్, మాజీ సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, కడవకొల్లు శ్రీనివాసరావు, సనక జగన్, కాగిత రామారావు, బచ్చు పూర్ణచంద్రరావు పరిశే వెంకటేశ్వరరావు తో పాటు పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ మలబార్ గోల్డ్ & డైమండ్స్ లో సరికొత్త 'నువా' కలెక్షన్ ఆవిష్కరణ



**విజయవాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** ప్రముఖ ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్ & డైమండ్స్ తమ తాజా న్యాచురల్ డైమండ్ ఆభరణాల కలెక్షన్ 'నువా' ను అధికారికంగా మార్కెట్లోకి విడుదల చేసింది. ప్రకృతిలో కనిపించే సున్నితమైన ఆకృతులు, నిర్మాణాలు మరియు అందమైన వివరాల నుంచి స్ఫూర్తి పొంది ఈ సరికొత్త కలెక్షన్‌ను రూపొందించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక షోరూమ్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా షోరూం మార్కెటింగ్ మేనేజర్ ఖాసి మాట్లాడుతూలిలి, ప్రకృతి అద్భుతాలను ఆధునిక విలాసవంతమైన శైలితో మేళవించి ఈ ప్రత్యేక కలెక్షన్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. గీతలు, తేనెగూడు నమూనాలు, భూమి సహజంగా సృష్టించిన ఆకృతులు మరియు జీవంతో నిండిన ప్రకృతి డిజైన్ల వంటి సూక్ష్మ అంశాలను ఈ కలెక్షన్ అద్భుతంగా ప్రతిబింబిస్తుందని ఆయన వివరించారు.

**బంగారు నాణ్యత:** ఈ ఆభరణాలను 18 క్యారెట్ మరియు 14 క్యారెట్ బంగారంతో రూపొందించారని అన్నారు. న్యాచురల్ డైమండ్స్‌ను రంగురంగుల రత్నాలు, సిరామిక్ కలర్ ఎనామెలింగ్ మరియు బహువర్ణ రోడియం ఫినిషింగ్‌తో సమన్వయం చేసి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ సరికొత్త 'నువా' కలెక్షన్‌కు ప్రముఖ బాలీవుడ్ నటి కరీనా కపూర్ ఖాన్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమె సహజమైన సొగసు, ఆత్మవిశ్వాసం ఈ కలెక్షన్ స్ఫూర్తికి చక్కగా సరిపోతాయని సంస్థ పేర్కొంది. మన చుట్టూ ఉన్న ప్రకృతి యొక్క సూక్ష్మ నిర్మాణాల అందాన్ని వేడుక చేసుకోవడమే ఈ కలెక్షన్ ప్రధాన ఉద్దేశమని, ఆధునిక మహిళల జీవనశైలికి మరియు వివిధ సందర్భాలకు అనువుగా ఉండేలా ఇవి రూపొందించబడ్డాయని తెలిపారు. ఈ సరికొత్త ఆవిష్కరణతో న్యాచురల్ డైమండ్ ఆభరణాల విభాగంలో మలబార్ గోల్డ్ & డైమండ్స్ తన పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేసుకుంది. స్థానిక వినియోగదారులు, ప్రముఖ అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొని సరికొత్త డిజైన్లను ఆసక్తిగా వీక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నూరి పర్వీన్,షేక్ రకీనా తబసమ్,మేఘన,ఆకాంక్ష,మలబార్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## మోపిదేవి స్వామివారిని దర్శించుకున్న గోల్డెన్ ప్రొడక్షన్స్ చిత్ర యూనిట్..



**మోపిదేవి/అవనిగడ్డ,జూన్ 20 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా మోపిదేవిలో స్వయం భువుగా వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని గోల్డెన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న క్యాస్ట్ చిత్ర యూనిట్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హీరో గగన్ బాబు , చిత్ర నిర్మాత తోట లక్ష్మీ కోటేశ్వరరావు , దర్శకులు ఏకె జంపన్న లు శనివారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి ఆశీస్సులు కోసం స్వామివారి దర్శనానికి వచ్చినట్లు వారు తెలిపారు.

# పేదల సంక్షేమానికి అంకితమైన నారా భువనేశ్వరి

● మంత్రి వాసంశెట్టి సుభాష్ ● రామచంద్రపురంలో ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



**రామచంద్రపురం,జూన్ 20 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని రామచంద్రపురంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, నారా భువనేశ్వరి సమాజ సేవలో తనదైన ముద్ర వేసిన గొప్ప వ్యక్తిత్వమని కొనియాడారు. ముఖ్యంగా ఆమె ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు విద్యా సహాయం, ఆరోగ్య సేవలు, విపత్తుల సమయంలో సహాయక కార్యక్రమాలు, మహిళా సాధికారత కోసం చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమన్నారు. ప్రత్యేకించి తలసేమియా బాధిత చిన్నారులకు వైద్య సహాయం అందించడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, అవసరమైన చికిత్సలు అందేలా కృషి చేయడం వంటి సేవా కార్యక్రమాల ద్వారా వేలాది కుటుంబాలకు అండగా నిలిచారని మంత్రి పేర్కొన్నారు. సేవా భావంతో నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తున్న నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, పట్టణ జనసేన అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, వైద్య సిబ్బంది,కూటమి పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ తీరాన యోగానందం..

● విజయవంతంగా విద్యార్థుల థీమ్ యోగా ● యోగా విద్యార్థి జీవితంలో కొత్త వెలుగులు నింపుతుంది

● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, జూన్ 20 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణా నది తీరంలో బెరం పార్కులో ఇంటర్మీడియెట్ విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల థీమ్ యోగా కార్యక్రమం శనివారం ఉత్సాహభరిత, ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా జరిగింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని యోగా ఆసనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ, యోగా విద్యార్థుల జీవితంలో సానుకూల మార్పులకు నాంది పలుకుతుందని అన్నారు. యోగా సాధన ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, మానసిక ప్రశాంతత పెంపొందుతాయని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి లక్ష్యాలను సాధించడానికి యోగా ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణానికి యోగా పునాది వంటిదని, ప్రతి విద్యార్థి నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని.. యోగాతో ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల ఆర్టిస్టిక్ యోగా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్య అధికారి ప్రభాకర్, జూనియర్ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ కోడూరు మండల శాఖ చైర్మన్‌గా జరుగు పోతురాజు



**కోడూరు, జూన్ 20 (వార్తాప్రభ) :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోడూరు మండల శాఖకు నూతన కమిటీ చైర్మన్ గా జరుగు పోతురాజు నియమితులయ్యారు. శనివారం కోడూరు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కే.పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ గా జరుగు పోతురాజు, వైస్ చైర్మన్ గా తోట శ్రీనివాసరావు, కోశాధికారిగా కొండవీటి సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోడూరు మండలంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ పునఃస్థాపించి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ ఎన్నిక జరిగిందని, శాశ్వత కాల సభ్యుల ఆమోదంతో నూతన కమిటీని ఎంపిక చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. విపత్తుల నిర్వహణ కన్వీనర్ గా రేపల్లె యోగ ప్రకాష్,ఫండ్స్ నిర్వహణ కన్వీనర్ గా గోనా వేణుగోపాలరావు ,ఫస్ట్ ఎయిడ్ కమిటీ కన్వీనర్ గా జొన్నా రవిశంకర్ నియమితులయ్యారు. నూతన కమిటీ ద్వారా కోడూరు మండల ప్రజలకు మెరుగైన వైద్య సహాయం, అవగాహన కార్యక్రమాలు అందించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఫస్ట్ ఎయిడ్ అవగాహన పెంచాలని తహశీల్దార్ సూచించారు. నూతనంగా ఎంపికైన రెడ్ క్రాస్ చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారులను తహశీల్దార్ సత్కరించి అభినందించారు. ఈ సమావేశంలో రెడ్ క్రాస్ సభ్యులు మద్దాలి ప్రసాద్, అన్నం వెంకటేశ్వరావు, వేజెండ్ల శ్రీనివాసరావు, మోపిదేవి స్వరూప్, కోట మహిధర్, చిట్టి ప్రోలు, కేశవ, పిల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై ఉద్యోగులు నిత్యం శ్రద్ధ వహించాలి

● లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి ● హెచ్‌బీఎల్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం ● ఎముకలు, కీళ్ల ఆరోగ్యానికి ప్రత్యేక పరీక్షలు





**విశాఖపట్నం/దువ్వాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** దువ్వాడలోని హెచ్‌బీఎల్ సంస్థ ఉద్యోగుల కోసం లీ ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమైన్, లీ ఫార్మా యూనిట్--3 సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఎముకలు, కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జూన్ 16, 17 తేదీల్లో నిర్వహించిన ఈ శిబిరానికి ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి మాట్లాడుతూ ఉద్యోగులు తమ ఆరోగ్యంపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో తగిన పోషకాలు ఉండేలా చూసుకోవాలని, తాజా పండ్లు, పోషకాహారంతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఎముకలు, కీళ్ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ వైద్య శిబిరం ద్వారా సుమారు 300 మంది ఉద్యోగులు లబ్ధి పొందారు. శిబిరంలో భాగంగా చేతి పట్టు బలం పరీక్ష, శరీర బరువు-ఎత్తు నిష్పత్తి పరీక్ష, రక్తహీనత పరీక్ష, యాదృచ్ఛిక రక్తంలో చక్కెర స్థాయి పరీక్ష, రక్తపోటు పరీక్ష, ఎముకల సాంద్రత పరీక్ష, శరీర నిర్మాణ విశ్లేషణ వంటి పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం వైద్య నిపుణులు, పోషకాహార నిపుణులు ఉద్యోగుల ఆరోగ్య నివేదికలను పరిశీలించి, అవసరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులపై వ్యక్తిగతంగా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ సమన్వయకర్తలు సరోజిని, జయలక్ష్మి, వైద్య నిపుణురాలు డాక్టర్ రాధిక, పోషకాహార నిపుణులు మాధురి, క్రాంతి, నర్సింగ్ సిబ్బంది భాగ్యలత, పావని, లీ ఫార్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ మైనారిటీ ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ హుస్సేన్ కు ఘన నివాళులు...

● కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం... ● నూర్ భాషా డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా





**విజయవాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందని నూర్ బాషా డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా స్పష్టం చేశారు. ఇంతియాజ్ హుస్సేన్ పార్టీ పట్ల ఎంతో అభిమానం, నిబద్ధత కలిగిన కార్యకర్తగా వెలుగొందారని, ఇంతియాజ్ హుస్సేన్ మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం అర్బన్ మైనారిటీ ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ హుస్సేన్ ఐదవ వర్ధంతి కార్యక్రమం 35వ డివిజన్, బెజ్జోనిపేట, మసీదు సెంటర్లో సయ్యద్ ఫయాజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నూర్ భాషా డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్, టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ ఫతావుల్లా, రాష్ట్ర మహిళా సెక్రటరీ ఆషా, పాల్గొని ఇంతియాజ్ హుస్సేన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ ఇంతియాజ్ హుస్సేన్ పార్టీ పట్ల ఎంతో అభిమానం, నిబద్ధత కలిగిన వ్యక్తని, ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. అకాల మరణం చెందిన కార్యకర్తల కుటుంబాలను తమ కుటుంబ సభ్యుల్లాగే ఆదుకుంటామని, వారికి ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు లేకపోయినా వారి సేవలను స్మరించుకుంటూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం పార్టీ సంప్రదాయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఉపాధ్యక్షులు కొట్టేటి హనుమంతరావు, దళిత సీనియర్ నాయకుడు పరిసపోగు రాజేష్, డివిజన్ ప్రెసిడెంట్ బూదాల నందకుమారి, మైనార్టీ నాయకులు షేక్ హబీబ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖాదర్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్ పైడిమాల సుభాషిణి, టిడిపి నాయకులు అట్లూరి కొండ, దుర్గా, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

● వేతన సవరణ కమిషన్ వెంటనే నియమించాలి. ● హెల్త్ కార్డులు సమస్యకు పరిష్కారం చూపండి ● ఉద్యమ కార్యాచరణకు సిద్ధం ● ఏపీ జేఏసీ చైర్మన్ ఏ విద్యాసాగర్





**విజయవాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని పి ఆర్ సి కమిషన్ ను వెంటనే నియమించాలని కూటమి ప్రభుత్వం పై ఉద్యోగులు పెట్టుకున్న ఆశలు నెరవేరడం వైపు అడుగులు పడాలని ఎ పి జే ఎ సి చైర్మన ఎ.విద్యాసాగర్ అన్నారు.ఎపీజేఏసీ చైర్మన్ ఎ. విద్యాసాగర్ అధ్యక్షతన శనివారం విజయవాడ గాంధీనగర్‌లోని ఎన్జీవో హోమ్‌లో ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటేరియట్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎపీజేఏసీ చైర్మన్ ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని కీలక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఉద్యోగులకు జీతాలు సక్రమంగా చెల్లించడం, ఉద్యోగులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడం, రూ.21 వేల కోట్ల బకాయిలను చెల్లించడం, ఉద్యోగ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచడం, మెమో 57 పై సానుకూల ఉత్తర్వులు, 8 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ ప్రక్రియకు ఆమోదం తెలిపి ప్రక్రియను ప్రారంభం చేయడం వంటి నిర్ణయాలను స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే ఉద్యోగుల ప్రధాన డిమాండ్ అయిన వేతన సవరణ కమిషన్ (పిఆర్సి) నియామకంపై ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. 2023 నుంచి పీఆర్సీ లేకపోవడంతో ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే వేతన సవరణ కమిషన్‌ను ఏర్పాటు చేసి నివేదిక తుది దశకు చేరుకున్నదని, వేతన సవరణ కూడా అయిపోయే పరిస్థితి ఉందని,కేంద్ర ప్రభుత్వం కూడా వేతన సవరణ ప్రక్రియను ప్రారంభించిందని గుర్తు చేశారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇప్పటి వరకు పీఆర్సీ కమిషన్‌ను నియమించకపోవడం విచారకరమన్నారు. ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను విడతల వారీగా చెల్లించడం సంతోషకరమే అయినప్పటికీ, 2022, 2023, 2024, 2025 సంవత్సరాలకు సంబంధించిన సరెండర్ లీవ్ బకాయిలను ప చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డుల వ్యవస్థ ఇంకా సమర్థవంతంగా పనిచేయడం లేదని, ఉద్యోగులు ప్రీమియం చెల్లిస్తున్నప్పటికీ సరైన వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2018 తర్వాత వేతన సవరణ జరగకపోవడం ఉద్యోగుల పట్ల అన్యాయమని పేర్కొన్న ఆయన, సరెండర్ లీవ్‌ల సమస్య కూడా ఇంకా పెండింగ్‌లోనే ఉందన్నారు. గత ప్రభుత్వం ఈ అంశాలపై కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ, కమిషన్ చైర్మన్ రాజీనామా చేసిన నేపథ్యంలో మూడు సంవత్సరాల కాల పరిమితి ముగిసినప్పటికీ కొత్త చైర్మన్ నియామకం జరగకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణమే వేతన సవరణ కమిషన్‌ను నియమించి, పెండింగ్ అంశాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ఎపీజేఏసీ తరపున ఎ. విద్యాసాగర్ డిమాండ్ చేసారు. ఉద్యోగాలు గత రెండు సంవత్సరా లగా రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా నిర్మాణాత్మక సహకారాన్ని అందిస్తు న్నారని, వేతన సవరణ కమిటీ విషయంలో ప్రభుత్వం ముందుకు రాకపోతే ఉద్యమం తప్పితే మరొక మార్గం లేదని ఐక్య ఉద్యమాలకు కూడా వెనొకాడమని స్పష్టం చేశారు. జే ఏ సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ కె ఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారం లో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరి పట్ల ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు పిఆర్సి, ఇంటీరియమ్ రిలీఫ్, సరెండర్ లీవ్ వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి సమస్యలను వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం బకాయపడ్డ 21 వేల కోట్లను చెల్లించినప్పటికీ, వేతన సవరణ కమిటీ విషయంలో స్పందించకపో వడం సబబు కాదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలకు, గురుకుల పాఠశాలల పదవీ విరమణ 62 సంవత్సరాలకు పెంచటం, 57 మెమో ద్వారా 2004 ముందు నోటిఫై అయిన 11 వేల మందిని సిపిఎస్ నుంచి ఓపిఎస్ పరిధి లోకి తీసుకు వచ్చే అంశంలో ప్రభుత్వ సానుకూలంగా దృక్పధం ఉండాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల విషయంలోనూ సర్వీస్ మేటర్స్ విషయంలోనూ మిగిలిన అంశాలలో ఉద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

**డిమాండ్లు:** 1. పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలి, ఐ.ఆర్. ప్రకటించాలి. 2. హెల్త్ కార్డుల వ్యవస్థ సక్రమంగా పనిచేసేటట్లు చేయాలి, ముఖ్యమంత్రి హామీ నెరవేర్చాలి. 3. ఉద్యోగులకు సరెండర్ లీవ్, బకాయిల చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి, పెండింగ్ డి.ఎ లలో రెండు మంజూరు చెయ్యాలి. పిఆర్సి, డి.ఏ బకాయిలు చెల్లించాలి. 4. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్టు పరీక్ష నుంచి మినహాయింపు వచ్చేల చట్ట సవరణకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. 5. సిపిఎస్ ను రద్దు చేసి పాత్ పెన్షన్ పునరుద్దరించాలి. చనిపోయిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాలకు 121వ జీవోకు సవరణ ఇస్తూ వారి కంట్రిబ్యూషన్ వారికి చెల్లించాలి. 6. పెన్షనర్లకు గత ప్రభుత్వం తగ్గించిన ఎడిషనల్ క్వాంటం పెన్షన్ మంజూరు చేయాలి 7. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీం మంజూరు చేయాలి. 8. పదవీ విరమణ వయసు 62 సంవత్సరాల పెంపు విషయం అలాగే మెమో 57 విషయములో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకున్నందున వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలి. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ వేగవంతం చేయాలి. 9. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం కలగజేయాలి. 10. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చెయ్యాలి. ఈ విషయాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారికి ఏపీ జెఎసి సంఘాల ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రాన్ని అందజేయాలి. అలాగే జూలై ఒకటవ తేది నుండి ఎనిమిదవ తేది మధ్య జిల్లా మరియు తాలూకా జె.ఏ.సిల ప్రతినిధి బృందం పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు మరియు జిల్లా కల్లెక్టర్లకు వినతి పత్రం అందజేయాలి. జూలై నెలాఖరులోగా ప్రభుత్వం స్పందించకపోతే, జూలై 26వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా ఏపీజేఏసీ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటుచేసి కార్యాచరణ చేయాలి. ఈ విషయంలో ఉద్యమానికి గాని, ఐక్య ఉద్యమాలకు గాని వెనుకాడే ప్రసక్తి లేదన్నారు. ఈ సమావేశం లో ఏపీ జేఏసి డిప్యూటీ సెక్రటరీ జనరల్ డివి రమణ, ఏపీ జేఏసి నాయకులు యం రఘు నాథ్ రెడ్డి ఎస్టీయూ, జి హృదయరాజు ఏపీటిఫ్ 1938, ఎం. కృష్ణయ్య -- పి.ఆర్.టి.యు., బసవలింగం ఏపీటిఫ్ 257, కె. ప్రకాశ్ రావు -- అప్తా, ఎ సాంబశివరావు ఏపీ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, రాజు ఏపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్, సిహెచ్ మరియా దాసు ఏపీ సిపిఎస్ అసోసియేషన్, జానీ పాషా పైక్ యండి ఏపీ గ్రామ వార్డు సచివాలయం, డి. వెంకటేశ్వర్లు -- రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్, కె రామ రావు ఏపీ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, మహంతి ఏపీ పంచాయితీరాజ్ డిప్లొమా ఇంజనీరింగ్ అసోసియేషన్, ఎస్ రాధమ్మ ఏపీ గవర్నమెంట్ నర్సస్ అసోసియేషన్, సి హెచ్ శ్రీనివాసరావు ఏపీ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎన్ జీ ఓస్ అసోసియేషన్ , ఆర్ హరినాథ్ ఏపీ పే అండ్ యాక్రన్ ఆఫీస్ వర్క్స్ ఎకౌంటు ఎంప్లాయిస్ అసోసియేషన్, శ్రీ సుధాకర్ -- ది కమర్షియల్ టాక్సెస్ ఎన్.జి.ఓస్ అసోసియేషన్ ఎస్ ఎల్ సోమయాజులు ఏపీ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ సర్వైవర్స్ సన్మాన సభ






**విజయవాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** స్థానిక బి ఆర్ టి రోడ్‌లోని హెచ్‌సిజి క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని "మూవ్ విత్ స్ట్రెంత్. హీల్ విత్ హోప్" థీమ్‌తో కార్యక్రమం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, క్యాన్సర్‌ను జయించిన వారి స్ఫూర్తిని గౌరవిస్తూ హెచ్ సీజీ క్యాన్సర్ సెంటర్, ఘనంగా నిర్వహించింది. హెచ్‌సిజి హాస్పిటల్ సీనియర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎం గోపీచంద్, డాక్టర్ కె పి రంగనాథ్, హెచ్‌సిజి విజయవాడ యూనిట్ సిఓఓ తేర్లి యువ కిషోర్ మాట్లాడుతూ "సెలబ్రేటింగ్ స్ట్రెంత్, వెల్‌నెస్ ఃఽ హోప్" అనే థీమ్‌తో జరిగే ఈ వేడుక నాకు చాలా ఆనందాన్ని కలిగిస్తుంది. "క్యాన్సర్‌తో పోరాడి తిరిగి జీవితంలోకి వచ్చిన వారి పట్టుదల, ధైర్యం స్ఫూర్తిదాయకం. యోగా, వెల్నెస్ ద్వారా వారికి మానసిక, శారీరక ఉత్సాహం అందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం. హెచ్ సీజీ ఎప్పుడూ రోగుల జీవితాన్ని ఆరోగ్యంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తుంది" అని తెలిపారు. యోగా సెషన్ తర్వాత సర్వైవర్స్‌ను శాలువా, స్మారక చిహ్నంతో సత్కరించి, వారి స్ఫూర్తిదాయక కథలను అనేకమంది వివరించారు. "మనందరం కలిసి పట్టు, ఆరోగ్యం, ఆశయాలతో యోగ జరుపుకుందాం" అనే సందేశంతో హెచ్ సీజీ టీం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించండి.

# ప్రాణదానంలో యశోద సరికొత్త చరిత్ర..

● దేశంలోనే తొలి 'ప్లాటినం' ఎక్మో కేంద్రంగా హైదరాబాద్ బ్రాంచ్




**విజయవాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** హైదరాబాద్ నగర వైద్యరంగం మరో అద్భుతమైన అంతర్జాతీయ శిఖరాన్ని అధిరోహించిందని క్రిటికల్ కేర్ క్లినికల్ డైరెక్టర్ వెంకట్ రామన్ కోలా అన్నారు. శనివారం ఐలాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోగుల పాలిట సంజీవనిగా మారుతున్న స్థానిక హైటెక్ సిటీలోని యశోద ఆసుపత్రి, ఎక్స్‌ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజేషన్ (ఎల్సో) నుంచి అత్యున్నత 'ప్లాటినం' పురస్కారాన్ని కైవసం చేసుకుంది. రోగుల భద్రత, అత్యుత్తమ వైద్య ప్రమాణాల పాటింపులో కనబరిచిన చిత్తశుద్ధికి దక్కిన ఈ అంతర్జాతీయ గుర్తింపుతో, భారతదేశంలోనే ప్లాటినం సర్టిఫికేట్ సాధించిన ఏకైక ఎక్మో కేంద్రంగా యశోద చరిత్ర సృష్టించిందని వెల్లడించారు. అత్యంత క్లిష్టమైన ఎక్మో చికిత్సలో ఆసుపత్రిలోని బహుళ విభాగాల వైద్య బృందం కనబరుస్తున్న అంకితభావానికి, అత్యున్నత నిబంధనల నిర్వహణకు ఈ అవార్డు ఒక సజీవ నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. ఈ అత్యాధునిక వైద్య కేంద్రంలో వీఏ, వీవీ, ఈసీపీఆర్ లాంటి అత్యంత సంక్లిష్టమైన సేవలతో పాటు బహుళ అవయవాలకు ప్రాణం పోసే వ్యవస్థ నిరంతరం అందుబాటులో ఉంచారు. నిపుణులైన ఇంటెన్సివిస్టులు, కార్డియోథొరాసిక్ సర్జన్లు, పెర్ఫ్యూషనిస్టులు, ప్రత్యేక ఐసీయూ నర్సింగ్ బృందం రోగులకు విశేష సేవలు అందిస్తోంది. కాలేయం, మూత్రపిండాలు, గుండె, ఊపిరితిత్తులు, ఎముక మజ్జ మార్పిడి తదితర శస్త్రచికిత్సల్లో ఈ ఆసుపత్రి ప్రపంచ స్థాయి కేంద్రాలతో పోటీపడుతూ సత్తా చాటుతోంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను దేశ, విదేశాల నుంచి అత్యంత వేగంగా, సురక్షితంగా తరలించేందుకు ప్రత్యేక ఎక్మో సదుపాయం కలిగిన ఎయిర్ అంబులెన్స్ సేవలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వైద్యుడు మాధవ్ రెడ్డి వివరించారు. అత్యున్నత వైమానిక వైద్య సేవలను ఎక్మో సాంకేతికతతో అనుసంధానం చేయడం ద్వారా భారతీయ వైద్య విభాగంలో సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. ఈ అరుదైన విజయాన్ని పంచుకునేందుకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో టీమ్ లీడర్ చంద్రశేఖర్, మార్కెటింగ్ ప్రతినిధి ఆర్ శ్యామ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# యోగసాధనతో సర్వోన్నత వికాసం







**విజయవాడ పశ్చిమ జూన్ 20:(వార్తా ప్రభ ప్రతినిధి)** యోగా భోదం లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం యోగ సాధన చేయాలని, యోగసాధన ద్వారా మనసులోని మాలిన్యాలు తొలగిపోయి, సర్వోన్నత వికాసం కలుగుతుందని 20 సూత్రాల పథకం అమలు కమిటీ ఛైర్మన్ లంక దినకర్ అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కెబిఎన్ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్, ఎన్.ఎస్.ఎస్ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు సామూహిక యోగ ప్రదర్శన చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దినకర్ మాట్లాడుతూ యోగ సాధనతో ఆలోచనల్లో స్పష్టత, నిర్ణయాల్లో ధైర్యం వస్తుందని, ఎక్కువసేపు కూర్చొని చదివే విద్యార్థుల్లో వెన్ను, మెడ సమస్యలు తగ్గుతాయన్నారు. యోగ ప్రక్రియకు జన్మస్థానం మన భారతదేశమని, ప్రస్తుతం ప్రపంచదేశాలన్నీ భారతీయ యోగసాధన విలువను గుర్తించి తమ దేశాల్లో అమలు చేస్తున్నాయన్నారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాస మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మనస్సు ఉంటుందని, అందుకే విద్యార్థులు, యువత రోజూ కొంత సమయాన్ని యోగ సాధనకు కేటాయించడం ఎంతో అవసరమన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ యోగ సాధన వల్ల మనసు ప్రశాంతంగా ఉండి చదువుపై దృష్టి కేంద్రీకరించే సామర్థ్యం పెరుగుతుందన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ యోగ శరీరం, మనసు, ఆలోచనల మధ్య సమతుల్యతను తీసుకువచ్చి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డి.హేమచంద్రరావు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.సాంబశివరావు, యోగశిక్షకులు గౌరీనాథ్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సుమారు 1000 మంది విద్యార్థులతో సహా కళాశాలలో యోగ కోర్సు చేస్తున్న విద్యార్థులు సామూహికంగా యోగాసనాలు వేశారు.

## చిత్తలూరులో జన్మదిన సందర్భంగా రక్తదాన కార్యక్రమం



**చేజర్ల జూన్ 20 (వార్తాప్రభ)** మండలంలోని చిత్తలూరులో యువ నాయకులు మోదేపల్లి పెంచల హర్ష జన్మదినాన్ని పురస్కరించుకుని సామాజిక బాధ్యతగా రెడ్ క్రాస్ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.మోదేపల్లి నవకృష్ణ చౌదరి మోదేపల్లి పెంచల నాయుడు ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పరిమితం చేయకుండా ప్రాణాపాయంలో ఉన్న రోగులు గర్భిణీలు తలసేమియా బాధితులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో రక్తదాన కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడగలదని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా 4 యూనిట్లు రక్తదానం చేశారు.హర్ష మిత్రులు అభిమానులు గ్రామ యువత స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**మచిలీపట్నం జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర (సాస) కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పరిశుభ్రతను నిరంతరం పాటించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు సూచించారు.

## మర్రిపాడులో ఘనంగా రెవెన్యూ డే నిర్వహణ




**ఆత్మకూరు జూన్ 20 ( వార్తాప్రభ)** మర్రిపాడు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం రెవెన్యూ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు ఏఎంసీ చైర్మన్ జనార్దన్ నాయుడు శాఖమూరి నారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మండల తహసీల్దారు అనిల్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెవెన్యూ శాఖ గత ఏడాది కాలంలో చేపట్టిన కార్యక్రమాలు సాధించిన పురోగతిని వివరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని 21 రెవెన్యూ గ్రామాల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రెండు గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియ పూర్తిచేశామని తెలిపారు.త్వరలో ఆయా గ్రామాల రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. మరో నాలుగు గ్రామాల్లో రీ-సర్వే పనులు తుది దశలో ఉండగా, మూడు గ్రామాల్లో భూ సర్వే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2027 నాటికి రీ-సర్వే పనులను పూర్తిచేసి రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు వెల్లడించారు.రెవెన్యూ డే సందర్భంగా మాజీ కలెక్టర్ ఎస్.ఆర్. శంకరన్ సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో శంకరన్ స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు.అలాగే ఇటీవల విధి నిర్వహణలో ఉండగా అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ రెవెన్యూ అధికారికి రెవెన్యూ సిబ్బంది నివాళులర్పించి నిమిషం పాటు మౌనం పాటించారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో తమ తమ హోదాల్లో విశిష్ట సేవలు అందించిన నలుగురు సిబ్బందిని ఘనంగా సత్కరించి ప్రశంసించారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమం చివర్లో జనగణమన గీతాలాపనతో రెవెన్యూ డే వేడుకలు ముగిశాయి. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఆటో బోల్తా- డ్రైవర్‌కు తీవ్రగాయాలు



**సంగం జూన్ 15(వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలం వెంగారెడ్డిపాలెం సమీప జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆత్మకూరు నుంచి నెల్లూరు వైపు వెళున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ఘటనలో ఆటో డ్రైవర్ ఎం.కొండయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## యువత, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలి..

### యూనియన్ బ్యాంక్ ఎండీతో ఎంపీ బాలశౌరి చర్చలు



**మచిలీపట్నం జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి యూనియన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఆశిష్ పాండేతో విజయవాడ నోవాటెల్ హోటల్‌లో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా మచిలీపట్నంలో నిర్మించనున్న డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ బాలశౌరి సూచించారు.అలాగే మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని యువత, మహిళలు, ఔత్సాహిక వ్యాపారవేత్తలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచేందుకు బ్యాంకింగ్ రంగం మరింత చురుకైన పాత్ర పోషించాలని కోరారు.ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) ప్రారంభించాలనుకునే వారికి రుణాల మంజూరులో సౌలభ్యం కల్పించాలని సూచించారు. గేదెల పెంపకం, గొర్రెల పెంపకం, నాటు కోళ్ల పెంపకం, పాల ఉత్పత్తి, పాడి పరిశ్రమ, మత్స్యరంగం వంటి గ్రామీణ ఆధారిత ఉపాధి రంగాలకు రుణ సదుపాయాలను మరింత విస్తరించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించాలని యూనియన్ బ్యాంక్ ఎండీ, సీఈఓను ఎంపీ బాలశౌరి కోరారు.పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పన, గ్రామీణ ఆర్థిక బలోపేతం లక్ష్యంగా బ్యాంకులు మరింత సహకారం అందించాలని ఆయన పేర్కొన్నారు.

## లైవ్ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగోత్సవ్ -2026

### విద్యార్థినీ విద్యార్థులతో నిండిన జి.ఐ.జి. ఇంటర్నేషనల్ స్కూల్ గ్రౌండ్




**విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా లైవ్ భారత్ ఫౌండేషన్ మరియు జి.ఐ.జి ఇంటర్నేషనల్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో "యోగోత్సవ్--2026" కార్యక్రమం శనివారం ఉదయం గొల్లపూడి లోని జి.ఐ.జి ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా లైవ్ భారత్ ఫౌండేషన్ చైర్మన్ వల్లూరు ప్రకాష్ నారాయణ ఢిల్లీ నుంచి సామాజిక మాధ్యమాల ద్వారా విద్యార్థులకు తన సందేశాన్ని అందజేశారు. యోగ మన జీవితంలో ఆరోగ్యాన్ని నింపుతుందని, అనారోగ్యాల బారిన పడకుండా కాపాడటంతో పాటు శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే యోగను అలవాటు చేసుకోవాలని, ఆ ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించామని పేర్కొన్నారు. విద్యార్థులు యోగను తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకుని ప్రతిరోజూ సాధన చేయాలని కోరారు.జి.ఐ.జి ఇంటర్నేషనల్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి ఎన్. రమ్య మాట్లాడుతూ, యోగా దినోత్సవం సందర్భంగా మాత్రమే కాకుండా తమ పాఠశాలలో విద్యార్థులకు నిత్యం యోగా శిక్షణ అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా, వారి మానసిక మరియు శారీరక ఉల్లాసాన్ని పెంపొందించే ఆటలు, పాటలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలకు కూడా తమ పాఠశాల ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు స్ఫూర్తినిస్తూ పాల్గొన్న అండర్-18 నేషనల్ ఆర్చరీ ఛాంపియన్ డాలి శివాని మరియు ఆమె కోచ్ చెరుకూరి సత్యనారా యణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారి విజయగాథలు, క్రీడా ప్రస్థానం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపగా, క్రమశిక్షణ, పట్టుదలతో లక్ష్యాలను సాధించవచ్చనే సందేశాన్ని అందించారు.అలాగే ఈ కార్యక్రమంలో ఈ జోన్ సెక్యూరిటీ సొల్యూషన్స్ డైరెక్టర్ చలపాటి వెంకటేశ్వరరావు, హెల్ప్ హాస్పిటల్స్ సీఈఓ చలపాటి జయంత్, మల్లెతీగ మాగజైన్ సంపాదకులు కలిమిశ్రీ, కార్యక్రమ నిర్వాహకులుభాను ప్రకాష్, మనోజ్ కమల్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి తమ సందేశాలను అందించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమశిక్షణ, విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం యొక్క ప్రాముఖ్యతను వివరించి, యోగా ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.కార్యక్రమం చివరిలో విద్యార్థులకు చక్కటి యోగా ఆసనాలు నేర్పించి ప్రదర్శింపజేసిన యోగా మాస్టర్ కొప్పుల శ్రీనివాస్‌ను అతిథులు ఘనంగా సత్కరించారు. గత అనేక సంవత్సరాలుగా ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వేలాది మంది ప్రజలకు ఉచితంగా యోగా శిక్షణ అందిస్తూ సమాజ ఆరోగ్యాభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్న ఆయనను అతిథులు ప్రత్యేకంగా అభినందించి, ఆయన సేవలను కొనియాడారు

## మినీ గురుకులంలో ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు



**తిరుపతి, జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా గూడూరులోని మినీ గురుకులంలో ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్, తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా యోగా గురువు రాజ్‌కుమార్ శిష్యులు, అసిస్టెంట్ యోగా ట్రైనర్ ఎస్.కే. షహీన్, యోగా ట్రైనర్ చాంద్ షహీర్ విద్యార్థులకు వివిధ యోగాసనాలు, ప్రాణాయామ పద్ధతులను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే యోగాపై ఆసక్తి పెంపొందించుకోవాలని, ప్రతిరోజూ యోగాసనాలు చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత కూడా పెరుగుతాయని అన్నారు. విద్యార్థులు యోగా, ధ్యానం, క్రీడలను నిత్య జీవితంలో భాగంగా చేసుకుని క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్.కే. షహీన్, చాంద్ షహీర్, లావణ్య, అంకమ్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## స్పెషల్ డ్రైవ్ లో భాగంగా బెల్టు షాపులపై దాడులు.



**మచిలీపట్నం జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత నాలుగు రోజులుగా జిల్లాలోని 8 ఎక్సైజ్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది ఈ.ఎస్.టి.ఎఫ్ మచిలీపట్నం టీంతో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బెల్ట్ దుకాణాలపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు జిల్లా వ్యాప్తంగా 32 బెల్ట్ కేసులు పెట్టి 32 మందిని అరెస్టు చేశారని తెలిపారు. జిల్లాలో కోడూరు, మొవ్వ, నాగాయలంక, గుడివాడ, పెద్దపారుపూడి, బంటుమిల్లి, గన్నవరం, అవనిగడ్డ, పమిడిముక్కల, బాపులపాడు, పెనమలూరు, ఉంగుటూరు, మోపిదేవి, మండలాల్లోని పలు గ్రామాలలో ఈ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 61.07 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు, 343 సీసాలు,బహిరంగ మద్యపానం జిల్లాలోని నందివాడ, మొవ్వ, పెనమలూరు, గన్నవరం, గుడ్లవల్లేరు, కోడూరు, ఉయ్యూరు, బంటుమిల్లి, బాపులపాడు మండలాల్లోని పలు గ్రామాలలో మొత్తం 16 కేసులు నమోదు చేశారు. 16 మందిని అదుపులోనికి తీసుకున్నారు. ఈ విస్తృతమైన దాడులు బెల్ట్ దుకాణాలపై మరిన్ని దాడులు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

## 2026 నవోదయ ఫలితాల్లో విశ్వం విజయదుందుభి

### 69 మంది విద్యార్థులతో రాష్ట్రంలో మరోసారి సత్తా చాటిన విశ్వం



**తిరుపతి,జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ స్థాయిలో 2026--2027 విద్యా సంవత్సరానికి నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో తిరుపతి విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు మరోసారి తమ అసాధారణ ప్రతిభను చాటుతూ ఘన విజయాన్ని నమోదు చేశారు. ఇప్పటికే విడుదలైన ప్రథమ, ద్వితీయ జాబితాలతో పాటు తాజాగా విడుదలైన మూడవ జాబితా ఫలితాల్లోనూ విశ్వం విద్యార్థులు అత్యధిక సంఖ్యలో ఎంపికై సంస్థ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి చేర్చారు. ఈ రోజు విడుదలైన మూడవ జాబితాలో పద్మిని, చైతన్య నాయక్, ఇందు, బద్రీనాథ్, శాంతికుమారి, గోమతి, హర్ష, నవనీష్, భావన, సుహాన్ తదితరులు నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి అర్హత సాధించారు. వీరితో పాటు ప్రథమ, ద్వితీయ జాబితాల్లో కే. గీతిక, సి. కార్తీక్ శ్రీహాన్ రెడ్డి, పి. నిశాంత్, సి. హేమతేజ, హెచ్. అనన్య, ఎం. భావదీష్, ఆర్. నికోలస్ ఫ్రాంక్లిన్, కే. సిద్ధార్థ, బి. సాయి అభిరామ్, బి. హనీశ్రీ, ఎస్.ఎం. ఇలియాస్, కే. సాయి కృష్ణ, లిఖిత, జోషిక, శ్రావ్య, రిచిత, ప్రవీణ్, గగన్ హర్ష, గణేశ్, హర్షిత, తనుష, కావ్య, అస్మా, వరుణ్ సందేశ్, చరితార్థ, ప్రీతం, తేజస్వి, శ్రీదేవి తదితరులతో కలిపి మొత్తం 69 మంది విశ్వం విద్యార్థులు 2026 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి ఎంపికైనట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 36 సంవత్సరాలుగా సైనిక్ స్కూల్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ తదితర జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు విశ్వం విద్యా సంస్థలు ప్రత్యేక శిక్షణ అందిస్తూ వేలాది మంది విద్యార్థులను ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశింపజేస్తున్నాయని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, శాస్త్రీయ ప్రణాళికతో కూడిన బోధన, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, ప్రత్యేక పరీక్షా విధానం, నిరంతర మూల్యాంకన పద్ధతులు, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వంటి అంశాలే విశ్వం విజయాలకు ప్రధాన కారణాలని తెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్షల్లో వరుసగా సాధిస్తున్న ఈ విజయాలు సంస్థ నాణ్యమైన శిక్షణకు నిదర్శనమని పేర్కొంటూ, విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. 2026--2027 విద్యా సంవత్సరానికి నవోదయ, సైనిక్ మరియు ఇతర రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ పొందదలచిన విద్యార్థుల తల్లిదండ్రులు మరిన్ని వివరాల కోసం 8688888802, 9399976999 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఆల్తుర్తిలో ఇంటింటి సర్వే వేగవంతం



**చేజర్ల జూన్ 20 (వార్తాప్రభ)** ఇంటింటి సమగ్ర సర్వే లో భాగంగా వెన్యూమరేషన్ ఫారాలు ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు ఇందులో భాగంగా మండలంలోని ఆల్తుర్తి గ్రామంలో పోలింగ్ బూత్ 30 లో భాగంగా ముస్లిం వీదిలో ఇంటింటా వెన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.సమగ్ర సర్వే గురించి గ్రామ పంచాయతీ బి ఎల్ ఓ సల్మాన్ రాజు మరియు గ్రామ బి ఎల్ ఓ లు కందె మనోహర్ ప్రభాకర్ రెడ్డి వివరాలు నమోదు గూర్చి గ్రామ ప్రజలకు పూర్తి సమాచారాన్ని అవగాహన కల్పించారు ఈ వెన్యూమరేషన్ లొ ఇటువంటి సందేహాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కందె మనోహర్ తెలియజేశారు గ్రామంలో సర్ వేగవంతం చేయడంతో ఇప్పటికే సగం పైగా సర్వే జరిగిందని మాజీ ఉపసర్పంచ్ షేక్.ఖాదర్ భాషా పేర్కొన్నారు.